




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

ఆదివారం 12.05.2024 | సంపుటి : 10 సంచిక : 303 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# ప్రచారానికి తెర

- పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
- ముగిసిన నాల్గవదశ ప్రచారం



- శనివారం సాయంత్రం 6గంటలకు మూగబోయిన మైకులు
- తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ నిర్వహణ
- చివరిరోజు ప్రచారంతో హోరెత్తించిన ప్రియాంక, అమిత్ షా

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా నాలుగోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. తెలంగాణలో మైకులు మూగబోయాయి. చివరి రోజున ప్రచారాలతో హోరెత్తించారు. చివరిరోజు అమిత్ షా, నడ్డా, రాహుల గాంధీ,ప్రియాంకలు ప్రచారంతో మోరెత్తించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మూడు దశల్లో 285 లోక్‌సభ సెగ్మెంట్ల లో పోలింగ్ పూర్తయ్యింది. మే13 సో మవారం నాలుగో విడతలో 10 రాష్ట్రాల్లోని 96 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అలాగే ఎపిలో అసెం బ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నా యి. మొత్తం 175 స్థానాలకు పోలింగ్ జరు గనుంది. జూన్ 1న సాయంత్రం 6 గం టల 30 నిమిషాల వరకు ఎగ్జిట్‌పోల్స్ పై ఈసీ నిషేదం విధించింది. మ రోవై పు తెలుగు రాష్ట్రాల్లో వైన్ షాపులు బంద్ అయ్యాయి. లోక్ సభ ఎన్నికల క్రమంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మద్యం దుకాణాలు బంద్ అయ్యాయి. పోలింగ్ జరిగే మే 13వ తేదీ సాయం త్రం వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. కల్లు కంపౌండ్‌లు కూడా ఓపెన్ కావు. పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి ఓపెన్ అవుతాయి. శాం తి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈసీ ఆదేశాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఇక తెలం గాణ నుంచి లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీ చేస్తున్నారు. అత్య ధికంగా సికింద్రాబాద్ లో 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది తలపడు తుంటే 175 అసెంబ్లీ స్థానాలకు 238 7మంది పో టీలో నిలిచారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం తెర పడింది. సార్వత్రిక ఎన్నికల నాలుగో దశ లో భాగంగా

మిగతా 2లో..

## 144 సెక్షన్ అమలు

- 13న ఎన్నిక..జూన్ 4న కౌంటింగ్
- నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దు
- ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారానికి నో
- స్థానికేతరులు ఆయా ప్రాంతాలు విడిచి వెళ్లాలి
- పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి
- ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్
- ఇప్పటి వరకు రూ.320 కోట్ల నగదు సీజ్
- పోలింగ్ విధుల్లో లక్ష 90 వేల మంది సిబ్బంది
- 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



హైదరాబాద్(జనంసాక్షి): లోక్ సభ ఎన్నిక నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఆ తరవాత తెలంగాణ రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఆరు గంటల నుంచి ప్రచారం చేయొద్దని తేల్చి చెప్పారు. జూన్ 1వ తేది సాయంత్రం 6.30 నిమిషాల వరకు 144 సెక్షన్ ఉంటుందని వివరించారు. మే 13వ

మిగతా 2లో..

## కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి విస్తృతమైన ఏర్పాట్లు

తెలంగాణ డీజీపీ రవిగుప్తా వెల్లడి

వార్త 2లో



అసెంబ్లీ మాదిరే పార్లమెంట్‌లోనూ

# పట్టం కట్టండి

## పేదల గురించి ఎల్లప్పుడూ ఆలోచించేది కాంగ్రెస్ పార్టీయే

## భాజపా పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలుండవు

- ఆ పార్టీ బీజేపీది విభజించు, పాలించు విధానం
- రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నాలు
- పేదల కోసం మోదీ కంటితుడుపు చర్యలు
- తాండూరు సభ, కామారెడ్డి రోడ్‌షోలో ప్రియాంక
- పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలం పెరగాలన్న సీఎం రేవంత్

తాండూరు,కామారెడి (జనంసాక్షి): రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని దేశంలో ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలేవీ ఉండవని చెప్పారు. రైతుల, నిరుపేదలు, మహిళల కోసం ఆ ప్రభుత్వం ఏమీ చేయదన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ రూ.1200 ఉందని, తెలంగాణలో రూ. 500కే ఇస్తున్నామని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ప్రియాంక ప్రసంగించారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భాజపా పాలనలో పేదలపై వేసే పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. పేద రైతులు రూ.50 వేలు, రూ.లక్ష రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి రుణమాఫీ చేసేందుకు భాజపా సర్కార్ అంగీకరించదు. కానీ, బడా వ్యాపారులకు మాత్రం భాజపా సర్కార్ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసింది. కీలకమైన సంస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆడిస్తోంది. ప్రజలు ఎలా బతుకుతున్నారో తెలుసుకునే ప్రయత్నాన్ని మోదీ ఎప్పుడూ చేయరు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం వచ్చి ధర్మం అనే నినాదం ఎత్తుకుంటారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఓట్లు

మిగతా 2లో..



## రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దే బీజేపీ తొలి కర్తవ్యం

ఆ పార్టీ వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు

మతకల్లోలాలతో హిందూ -ముస్లింల చిచ్చుపెట్టాలని చూస్తున్నారు

పటాన్చెరు ప్రచారంలో సీఎం రేవంత్ విమర్శలు

హైదరాబాద్(జనంసాక్షి):దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పటాన్చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా

మిగతా 2లో..

# మోదీకి 75 ఏళ్లు నిండాయి

తదుపరి ప్రధాని ఎవరు?: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ • ఆప్‌ను అణిచివేయాలని చూశారు

అందుకోసం మోదీ ఏ ప్రయత్నాన్నీ వదల్లేదు • అద్భుతం జరిగి నేను మళ్లీ మీ మధ్యకు రాగలిగాను

మీరెంత అణగదొక్కితే మేం అంత పైకి లేస్తాం • స్పష్టం చేసిన ఢిల్లీ ముఖ్యమంత్రి

దిల్లీ(జనంసాక్షి): మద్యం విధానానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో మధ్యంతర బెయిల్ రావడంతో దిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారం ఆయన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఆమ్ ఆద్మీ కార్యాలయం వద్ద పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన సీఎం.. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమ పార్టీని సమూలంగా అణచివేయాలని వారు కోరుకున్నారని దుయ్యబట్టారు. మా పార్టీకి ఆ హనుమంతుడి ఆశీస్సులు ఉన్నాయి. అద్భుతం జరిగి నేను మళ్లీ మీ మధ్యకు రాగలిగాను. ఆమ్ ఆద్మీ చాలా చిన్న పార్టీ. కేవలం రెండు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. అలాంటి మమ్మల్ని అణచివేసేందుకు ప్రధాని మోదీ ఏ ప్రయత్నాన్నీ వదల్లేదు. నలుగురు నాయకుల్ని జైలుకు పంపించారు. ఒక పార్టీ నుంచి నలుగురు అగ్ర నేతలు జైలుకెళ్తే.. దాని మనుగడ కొనసాగగలదా? ఆప్‌ను మట్టికరిపించాలని ప్రధాని భావిస్తున్నారు. ఆప్ ఒక్కటే దేశానికి అద్భుతమైన భవిష్యత్తును అందించగలదని



మిగతా 2లో..



# తెలంగాణలో పది సీట్లు మావే

- 11 చోట్ల విజయావకాశాలు ఉన్నాయి.
- ఐదేళ్లలో తెలంగాణకు లక్షల కోట్ల నిధులు
- మిగులు బడ్జెట్ రాష్ట్రం ఇప్పడు అప్పలపాలు
- పదేళ్లలో స్వచ్ఛమైన పాలన ఇచ్చిన మోడీ
- బీజేపీకి కాంగ్రెస్ నేత రాహుల్ పోటీయే కాదు
- కశ్మీర్ ఎప్పటికీ భారత్‌దే: అమిత్‌షా
- వికారాబాద్ ఎన్నికల ప్రచార సభలో,
- హైదరాబాద్ మీడియా సమావేశంలో అమిత్ షా

వికారాబాద్,హైదరాబాద్(జనంసాక్షి): మిగులు బడ్జెట్ రాష్ట్రం తెలంగాణ ఇప్పుడు అప్పులపాలయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. గతంలో భారాస అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోందని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్లలో తెలంగాణకు రూ.లక్షల కోట్ల నిధులు ఇచ్చామని చెప్పారు. మరోసారి కేంద్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం. తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం. 11 చోట్ల విజయావకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 400 సీట్లు వస్తాయని మాకు పూర్తి విశ్వాసం

మిగతా 2లో..



# గెలిచేది మేమే

- నా రాజకీయ అనుభంతో చెబుతున్నా..
- కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోబోతోంది
- కాంగ్రెస్, బీజేపీల కన్నా మాకే ఎక్కువ సీట్లు
- రాష్ట్ర ప్రగతిని పక్కన పెట్టిన సీఎం రేవంత్
- మీడియా సమావేశంలో కెసిఆర్ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించబోతోందని, ఆ పార్టీపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో విఫలం అయ్యారని, చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఏయే రంగాల్లో ఏం చేయబోతున్నారో చెప్పలేదు. అమూల్య సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వెచ్చిస్తున్నారు. అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి, ప్రతిపక్షంపై విమర్శలు చేశారు. రాష్ట్ర

మిగతా 2లో..

# కేసీఆర్ అవినీతి వల్లే 'కాళేశ్వరం' కుంగింది

- గోదావరి నీళ్లు సముద్రం పాలయినా పట్టదా?
- కరెంట్ కష్టాలంటూ కేసీఆర్ మొసలి కన్నీరు
- మిషన్ భగీరథ డొల్లతనంపై అసత్యాలు ఎందుకు
- కాలు విరిగితే ప్రజల వద్దకు ఎలా వెళ్లగలిగారు?
- మళ్లీ చక్రం తిప్పుతానంటూ కేసీఆర్ ప్రగల్భాలు
- ఆయనను ప్రజలు నమ్మే రోజులు పోయాయి
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



ఖమ్మం(జనంసాక్షి):కృష్ణా జలాల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఏపీ సీఎం జగన్ కుట్ర పన్నారని.. అందుకే తన దోస్తు కోసం ఆంధ్ర ప్రాంతానికి ఆ నీటిని వదిలేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అద్భుతంగా కట్టానని కేసీఆర్ చెప్పుకుంటాడని.. కానీ ఆ ప్రాజెక్ట్ నిర్మాణ లోపం కారణంగానే గోదావరి నీళ్లు సముద్రంలో కలవడం లేదా అని ప్రశ్నించారు. గోదావరి మీద కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లోపం కారణంగా రెండు పిల్లర్లు కుంగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో నీటి సమస్యలతో రైతులు, కరెంట్ కష్టాలతో ప్రజలు

మిగతా 2లో..

# బండిది గాలి తిరుగుడే

- అంతే తప్ప ఎంపీగా ఉండి ఆయన ఒక్కపనీ చేయలేదు
- తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలి
- అందుకు కోసం ఎక్కువ ఎంపీలను రాష్ట్రం నుంచి పంపాలి
- పార్లమెంటులో మన తెలంగాణ గళం వినిపించాలి:కేటీఆర్



3లో

# ఒడిషాలో అధికారం మాదే

కాంగ్రెస్ సొంత ప్రజలనే భయపెట్టాలని చూస్తోంది • ఒడిశాలోని జిల్లాల పేర్లు చెప్పగలరా?

సీఎం నవీన్ పట్నాయక్‌కు మోదీ సవాల్ • ఒడిశాలోని ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



భువనేశ్వర్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, దాన్ని మనం గౌరవించాలని ఆయన అన్నారు. దీన్ని భాజపా నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందిస్తూ కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. ఆ పార్టీ సొంత ప్రజలనే భయపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. ఒడిశాలోని కందమల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. "పాకిస్థాన్ వద్ద అణుబాంబు ఉందని ఆ పార్టీ (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) నేతలు అంటున్నారు. మరి ఆ దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో తెలుసా? దాన్నుంచి ఎలా బయటపడాలో కూడా వారికి తెలియదు. వారి బాంబులను ఎవరైనా కొంటారేమోనని ఎదురుచూస్తున్నారు. కానీ వాటి నాణ్యత ప్రపంచమంతా తెలుసు కాబట్టి ఎవరూ కొనడానికి ఇష్టపడట్లేదు" అని దాయాదిని మోదీ ఎద్దేవా చేశారు. అలాంటి దేశం పేరు చెప్పి సొంత ప్రజలనే భయపెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. అనంతరంకాంగ్రెస్‌పైధ్వజమెత్తారు. తరచూ ఉగ్రదాడులు

మిగతా 2లో..



## అఫ్గానిస్థాన్‌లో ఆకస్మిక వరదలు

భారీ వర్షాలతో 300 మంది మృతి !

కాబుల్(జనంసాక్షి):అఫ్గానిస్థాన్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దాంతో దిగువ ప్రాంతాలకు వరదనీరు పోటెత్తింది. బఘ్లాన్ ప్రావిన్స్‌లో

వార్త 2లో

# తయారీ రంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలుపుతాం

దేశంలో ఆరోగ్యకర, భయరహిత, విశ్వసనీయమైన వాతావరణం నెలకొల్పడమే కాంగ్రెస్ లక్ష్యం: మల్లికార్జున ఖర్గే


న్యూఢిల్లీ(జనంసాక్షి):తాము అధికారంలోకి వస్తే భారత్‌ను వచ్చే ఐదేళ్లలో తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే హామీ ఇచ్చారు. ఆయన ఈ అంశంపై పార్టీ వ్యూహాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. దేశంలో తయారీని 14శాతం నుంచి 20శాతానికి చేరుస్తామన్నారు. గత 25 ఏళ్లలో భాజపా పాలనతో పోలిస్తే జీడీపీలో తయారీ రంగ




మిగతా 9లో..

# భువనగిరిలో గెలుపెవరిదో!

- ఎత్తులకు పైఎత్తులేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు
- నువ్వా నేనా అన్నట్లుగా ముగిసిన ప్రచారం





**గుండాల/ ఆలేరు, మే 11 (జనంసాక్షి) :** భువనగిరి పార్లమెంటు పరిధిలో తుంగతుర్తి ఆలేరు భువనగిరి మునుగోడు నకిరేకల్ ఇబ్రహీంపట్నం జనగామ సెగ్మెంట్లు ఉన్నాయి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి , బిఆర్ఎస్ నుండి క్యామ మల్లేష్ యాదవ్, బిజెపి నుంచి బూర నర్సయ్య గౌడ్ పోటీలో ఉన్నారు. భువనగిరి పార్లమెంటులో ఏడు సెగ్మెంట్లలో ఒక్క జనగామ తప్ప మిగతా అన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలుచుకుంది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇన్చార్జి బాధ్యతలను భుజాన వేసుకొని చామల గెలుపు కోసం ప్రయత్నిస్తుండడం చాలా కిరణ్ కుమార్ రెడ్డి గెలవచ్చునని అంచనా వేస్తున్నారు

### కెసిఆర్ సంక్షేమ పథకాలతో గెలుపు పై భరోసా

పార్లమెంటు సెగ్మెంట్లలో అత్యధిక ఓట్లు ఉన్న యాదవ సామాజిక వర్గంలోని కురుమ ఉపకులానికి చెందిన క్యామ మల్లేష్ బీసీ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్కు మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం సంక్షేమ పథకాలు శాసనసభ ఎన్నికలలో ప్రభావం సానుభూతి టిఆర్ఎస్ గెలుపుకు దారి తీయవచ్చునని విశ్లేషిస్తున్నారు

### మోడీ చరిష్మా బూర నర్సయ్య గౌడ్ గెలుపు కలిసొచ్చేనా?

ప్రధాని మోడీ చరిష్మా బూర నర్సయ్య గౌడ్ కు గతంలో ఎంపీగా ఉన్న పరిచయాలు గౌడ సామాజిక వర్గ ఓట్లు ఆయనకు లాభం చేకూర్చవచ్చు అని అంచనాలు ఉన్నాయి కేంద్రంలోని బిజెపి మరోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ నాయకులు కోరుకోవడం , బీసీలంతా చాప కింద నీరు లాగా తమ ఓటును సీక్రెట్ గా బూర నర్సయ్య గౌడ్ కు వేయబోతున్నారని ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మూడు ప్రధాన రాజకీయ పార్టీలు విజయం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూ నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం చేశారు.

## రన్నింగ్ కామెంటరీ



ముగిసిందోయ్
ఎన్నికల ప్రచార హెూరు
ప్రలోభాలకు
తెరతీయడం షురూ

ఓటరు జాగ్రత్త
అవసరం గురూ
లేదంటే ఐదేండ్లదాకా
తప్పదు బ్రదరూ

- పీఎస్ రవీంద్ర

# రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకున్న రేవంత్

- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పాలన
- అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా






**వనపర్తి బ్యూరో మే11 (జనంసాక్షి) :** తెలంగాణను కాంగ్రెస్ కు ఏటీఎం లా మార్చిన అవినీతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. శనివారం నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్కు మద్దతుగా వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్స్ లో జరిగిన విజయసంకల్ప సభలో ముఖ్యఅతిథిగా కేంద్ర హెూం సహకార శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు.కేంద్ర హెూం సహకార శాఖ మంత్రి మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరు నెలలైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, ముఖ్యంగా డిసెంబర్ 9 న చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ 70 ఏళు ్లగా ఎస్సీ ఎస్టీ ఓబీసీ వర్గాల వ్యతిరేకమని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచి 60 ఏళ్లు అధికారంలో ఉన్నా భారతరత్న ఇవ్వలేదని, కానీ బిజెపి పార్టీ అంబేద్కర్ కి సముచిత గౌరవంతో భారతరత్న పురస్కారాన్ని అందజేసింది అని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్ను రాష్ట్రపతిగా ఎంపిక చేశారని, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ క పాలనలో దళిత జాతికి కేవలం 41 వేల కోట్ల నిధులు కేటాయిస్తే నరేంద్ర మోడీ 185000 కోట్లు కేటాయించారని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పాలన సాగుతుందని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభివృద్ధికై 820 కోట్లతో కల్వకుర్తి కొల్లాపూర్ జాతీయ రహదారి,1100 కోట్లతో సోమశిల సిద్దేశ్వరం ఐకాన్ కేబుల్ వంతెన, అచ్చంపేట నల్లమల ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికై నరేంద్ర మోడీ బృహత్తర ప్రణాళికను మంజూరు చేయబోతున్నారని, భద్రాచలం,జోగులాంబ వరంగల్ రామప్ప రుద్రేశ్వర దేవాలయం అభివృద్ధి, పర్యాటక రంగం అభివృద్ధికి కేంద్రం ప్రసాద్ స్కీం ద్వారా వందల కోట్ల నిధులు విడుదల, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా 2,15,000 మందికి ఐదు లక్షల నగదు రహిత వైద్య సదుపాయం, 33000 మంది మాతృమూర్తులకు ఉజ్వల యోజన ద్వారా ఉచిత సిలిండర్ పంపిణీ, రెండు లక్షల రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి 6000 పెట్టుబడి సాయం అందుతుందని పేర్కొన్నారు.అనునిత్యం ఉగ్రదాడులతో అట్టుడికిన జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు తో ఉగ్రవాదులు టెర్రరిస్టులన అంతం, త్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి వస్తే ట్రిభూల్ తలాఖ్ మళ్ళీ తీసుకొస్తుందని హామీ ఇచ్చిందని నిజాం నవాబు రజాకర్ల అన్యాయాలను ఎదిరించి సాధించిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడానికి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు ఓవైసీ కి భయపడుతున్నాయని బిజెపికి 12 సీట్లు గెలిపిస్తే తెలంగాణ విమోచన దినోత్సవం బీజేపీ ప్రతి ఏటా నిర్వహిస్తుందని, రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మార్చి వేశాడని, కాంగ్రెస్ పార్టీ దేశానికి సురక్షితం కాదని జి 20 లాంటి అంతర్జాతీయ సదస్సు నిర్వహించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచడం కాంగ్రెస్కు సాధ్యం కాదని కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో సాధ్యమవుతుందని మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గెలవాలంటే నాగర్ కర్నూల్ లో భరత్ ప్రసాద్ ను భారీ మెజార్టీతో అదేవిధంగా తెలంగాణలో ప్రజలంతా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి 12 స్థానాలు గెలిపించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలో పార్లమెంట్ సభ్యులు పి.రాములు ఎంపీ అభ్యర్థి పోతుగంటి పోతుగంటి భరత్ ప్రసాద్, ఓబిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ భాష పార్లమెంట్ ప్రభారి అశోక్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, జక్కా రవినందరెడ్డి, ఏం శ్రీనివాస్ రెడ్డి బి శ్రీశైలం జ్యోతి రమణ చిత్తారి ప్రభాకర్, వనపర్తి గద్వాల నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డి నారాయణ పెళ్లయిన సుధాకర్ రావు పి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 'వెలిచాల'దే

- కరీంనగర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం
- రిజర్వేషన్లను కాపాడుకోవడం మీ చేతుల్లోనే ఉంది
- మత విద్వేషాలు మనకొద్దు : మంత్రి పొన్నం ప్రభాకర్
- భారీ జన ప్రదర్శన, బైక్ ర్యాలీ



**కరీంనగర్ బ్యూరో, మే 11 (జనం సాక్షి) :** కరీంనగర్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. గీతాభవన్ చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ నగరంలో ప్రధాన కూడళ్ళ మీదుగా కొనసాగింది. తెలంగాణ చౌక్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని తెలియజేశారు. నిరంతరం ప్రజలకు సేవ సేయడం నా కర్తవ్యం అని ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. వేలాది మంది కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ ఎన్నికలు దేశంలో ప్రధాని ఎవరు ఉండాలి అనే దాని కోసం జరుగుతున్నాయని, దేశ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. మే 13న జరిగే పోలింగ్ లో కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావు ను అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ కు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జనంతో తెలంగాణ చౌరస్తా కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ఇండియా కూటమితో మోడీలో భయం: వీహెచ్

**హైదరాబాద్, మే 11 (జనంసాక్షి) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి నీతులు చెబుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఇండియా కూటమికి మోదీ భయపడుతున్నారన్నారు. రజాకార్ల పాట ఎన్ని రోజులు పాడతారని అన్నారు. రజాకార్లు ఉన్నప్పుడు బీజేపీ ఎక్కడుందని ప్రశ్నించారు. అదానీ, అంబానీలకు మాత్రమే మోదీ న్యాయం చేశారని విమర్శించారు. మోదీ ఏమైనా అమితాబ్ అనుకుంటున్నాడా? షారూఖ్ అనుకుంటున్నాడా? అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మణిపూర్లో మహిళల బట్టలు విప్పి నడిపిస్తే మోదీ మాట్లాడారా అని ప్రశ్నించారు. కులగణన చేస్తామని 2008లో బీజేపీ నాయకులు అన్నారని... ఇప్పటిదాకా చేయలేదన్నారు. గుజరాత్లో ముస్లింలను ఊచకోత కోశారన్నారు. 'నా పేరే హనుమంతుడు. నేను రాముడి భక్తుడిని. నేను సచ్చేదాకా కాంగ్రెస్లోనే ఉంటా. కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేస్తా' అని వీహెచ్ స్పష్టం చేశారు.

# బండి సంజయ్ గాలి తిరుగుడు తప్పా బుడ్డ పనీ చేయలేదు

- గుడి కట్టే ఓట్లు అడగాలి అనుకుంటె కెసిఆర్ బ్రహ్మండమైన యాదాద్రి కట్టారు
- యువతులకు స్కూటీలు రాలేదు తెలంగాణకు లూటీలు వచ్చాయి
- కరీంనగర్ ప్రజల గొంతుక వినోద్ కుమార్
- హుజురాబాద్ కార్నర్ మీటింగ్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హుజురాబాద్, మే 11 (జనంసాక్షి) :** కెసిఆర్ పాలనంటే పదేళ్ల నిజం, బిజెపి పాలన పదేళ్ల విషం, 150 రోజుల కాంగ్రెస్ అబద్ధపు పాలన మధ్య పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలంతా ఆలోచించి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హుజరాబాద్ లోని సూపర్ బజార్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ కి 10, 12 సీట్లు తెలంగాణ ప్రజలు ఇస్తే ఆరు నెలల్లో కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలోకి ఓట్లు అడగడం సరైంది కాదని తెలంగాణలో కాలేజీలు కట్టారా దవఖాణలు నిర్మించారా లేక రైతుబంధు, దళిత బంధు లాంటివి అమలు చేశారో చెప్పి ఓట్లు అడగాలి అన్నారు. 10 ఏళ్ల నరేంద్ర మోడీ పాలనలో తెలంగాణలకు ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. పదేళ్ల క్రితం నరేంద్ర మోడీ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి అకౌంట్లో నల్లధనం తీసుకొని వచ్చి 15 లక్షలు వేస్తామని చెప్పారని, మరి ఆ 15 లక్షలు ఏవని ఆయన ప్రశ్నించారు. దీంతోపాటు ధరలు తగ్గిస్తా అని చెప్పిన మోదీ ప్రతి వస్తువుపై మరిన్ని ధరలు పెంచారని అన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు 400 ఉన్న సిలిండర్ ధరను 1200 చేశారని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా తీరని అన్యాయం చేశారన్నారు. దేవుళ్లను అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడం కాదని ప్రజలకు సేవ చేసి కోట్లు అడగాలని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ గెలిచిన తర్వాత బుడ్డ పని కూడా చేయలేదని, గల్లీలో గాలికి తిరగడం తప్పా జనాల తరఫున ఏరోజు పార్లమెంట్లో మాట్లాడలేదని అన్నారు. కనీసం నియోజకవర్గంలో ఒక్కసారి కూడా తన ముఖం చూపించలేదని ఒక్క పని కూడా చేయలేదన్నారు. 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని బొంద పెట్టాలని అన్నారు. బిజెపిని బొందపెట్టిన దేవుళ్ళకి ఏమాత్రం నష్టం ఉండదు అని అన్నారు. తెలంగాణలో నెర్రలు బారిన నేలలు ఉండేవని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులందరికీ సమృద్ధిగా నీళ్లు అందించి తెలంగాణను సస్యశ్యామలం చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఎందుకు అమలు చేయడంలేదో చెప్పాలన్నారు. రైతులకు ఇస్తానన్న 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ,ఆడపడుచులకు 2500, 4000 వృద్ధాప్య పెన్షన్లు, పెళ్లిళ్లు చేసుకున్న ఆడపడుచులకు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. 18 సంవత్సరాల నిండిన అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం స్కూటీలు రాలేదని, తెలంగాణలోకి లూటీలు మాత్రం వచ్చాయన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో కోడె గిద్దెలా దూకుడు ప్రదర్శిస్తున్నారని, రేవంత్ రెడ్డి పరిపాలన పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ గడగడ లాడిస్తున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి దమ్మున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నాడని, పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను కూడా గెలిపిస్తే వలపట దాపట్ల జోడు ఎడ్ల లాగా ఉంటారని, హుజురాబాద్ సమస్యలను దున్నుతారని అన్నారు. కరీంనగర్ సమస్యలపై పార్లమెంట్లో వినోద్ కుమార్ గొంతు ఎత్తుతారని, అలాంటి నాయకున్ని గెలిపిస్తే కరీంనగర్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు గెలు శ్రీనివాస్ యాదవ్, హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.




# నిరుపేద బిడ్డను ఆశీర్వదించండి

- ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ

**ఖానాపూర్ మే 11 (జనంసాక్షి) :** నిరుపేద కుటుంబం నుంచి వచ్చాను ప్రజా సేవే పరమావధి గా ఎంచుకున్నాను నన్ను మీరు ఆశీర్వదించండి అంటూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఓటర్లకు మొరపెట్టుకున్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల్లా ముందుండి నన్ను ఎన్నికల్లో నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని అన్నారు. ఈ నెల 13వ తారీఖున జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంగ్రెస్ కావాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జెండాల జాతర!!

ఐదేళ్ళకోసారి వచ్చే జాతర ఇది!
ఇందులో అన్నీ వింతలే అన్నీ మాయలే
సారా పాతదే సీసాయే కొత్తది!
రంగురంగుల అద్దాల్లోంచి అందంగా
భవిష్యత్ చూపించే చేయితిరిగిన లౌక్యం
రోజూ చూసే ఊళ్ళనే
ఇంద్రలోకాన్ని మరపించేలా
ఊరేగించడం
పాత నిష్క్రియా పరత్వమే
కొత్త అభూతకల్పనలు అద్దుకొని..
నవ్వు ముఖాలతో చాతీలు విర్చుకుని
నమ్మబలికే వాగ్దానాలతో ఊదరగొట్టడం
ఎక్కడో నిజం అర్థమౌతున్నా అందమైన
అబద్ధాలకు మొగ్గిపోయే బలహీనతే
విచక్షణ త్రాసుని
తారుమారు చేస్తుంది
ఈ ప్రలోభాల పండగ
ముగిస్తే..
ఆ మీటేదో నొక్కేసి
ఓటేదో కక్కేస్తే
అంతే! ఖేల్ ఖతం
దుకాణ్ బంద్..!
జాతర ఎత్తేస్తారు జాతకాలు చుట్టేస్తారు
కలలు కకావికలై రోజూలానే మనం
బతుకు పోరాటంలో మునిగి తేలడం
కాలే ఖాళీ డొక్కల్లో కాళ్ళుపెట్టి
పడుకోవడం!
అంతా మామూలే..
అందుకే! చేతిలో ఓటున్నప్పుడే
రంగులకల లోంచి మేల్కొని
వాస్తవాన్ని దూరదృష్టితో చూసి
తెల్సుకోవాలి
నిప్పులాంటి నిజానిజాల్ని లోతుగా
పట్టి చూసి మరీ తేల్చుకోవాలి
నేడు మనం వేసిన ఓటే రేపటి
మన బంగారు భవితకు
నాటిన
విత్తనమై మొలకలెత్తి
మహావృక్షమవ్వాలి..!!



**భీమవరపు పురుషోత్తమ్**
**ఎస్బీఐ ఇన్నీస్‌పేట్, రాజమండ్రి**
**9949800253**

## నీకు తప్పు..! నీ ఓటుకు తప్పు..!

అన్నా..! ఓ ఓటరన్నా..!
ఎన్నో కలలతో...
ఎన్నో ఆశలతో...
ఎన్నికల బరిలో...
దిగిన అభ్యర్థుల
జాతకాలు ఎవరికెరుక...?
నీకు తప్పు....నీ చేతిలోని
కనిపించని...ఆ కత్తికి తప్పు...
నీకు తప్పు....నీ చేతిలోని
కనిపించని...ఆ
కొడవలికి తప్పు...
నీకు తప్పు....నీ చేతిలోని
కనిపించని...ఆ
త్రిశూలానికి తప్పు...
నీకు తప్పు....నీ చేతిలోని
కనిపించని...ఆ
కరవాలానికి తప్పు...
నీకు తప్పు....నీ
అరచేతిలోని
కనిపించని...ఆ అణుబాంబుకు తప్పు...
నీకు తప్పు....నీ అరచేతిలోని
కనిపించని...ఆ వజ్రాయుధానికి తప్పు...
నీకు తప్పు....నీ చేతిలోని
కనిపించని...ఆ రామబాణానికి తప్పు...
నీకు తప్పు...నీ ఆకలికి తప్పు
నీకు తప్పు...నీ ఆవేశానికి తప్పు...
నీకు తప్పు...
నీ అంతరంగానికి
తప్పు...
నీకు తప్పు...
నీవు అనుభవిస్తున్న
నీ అణచివేతకు...
నీ బానిసత్వానికి తప్పు...



**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# 'ఆప్' ఆయేతో 'బహార్' ఆగయా!

'ఆప్ ' బాహర్ ఆయే తో ఇండియా కూటమీ మే ఔర్ బహార్ ఆగయా కేజిరి వాల్ జీ! అనే పరిస్థితి ఉన్నది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తోనే పరేషాన్ లో ఉన్న బీజేపీ కి, పీఎం నరేంద్ర మోడీకి ఇప్పుడు జైలు నుంచి ఢిల్లీ సీఎం, ఆప్ పార్టీ నేత బెయిలు మీద బయటకు రావడం మింగుడు పడని పరిస్థితి ఉన్నది. 13 న, అంటే ఎల్లుండి సోమవారం నాలుగో విడుత పోలింగ్ ఉన్నది. ఇప్పటికే రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లతో ఆగం ఆగం అవుతున్న బీజేపీ, పీఎం మోడీ, కేజీరీ వాల్ బయటకు రావడం తో మరిన్ని అబద్దాలు ప్రచారం లోకి తెచ్చే పరిస్థితి కనిపిస్తున్నది. చేసింది ఏమిలేదు, ఈ పది ఏండ్లలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించడం బదులు, పెద్ద నోట్ల రద్దు, ధరలు పెరగడం, అదే స్థాయి లో నిరుద్యోగం, అసమానతలు పెరిగి పోవడం, పేదల సంఖ్య 80 కోట్లకు పెరుగడం, రైతులు ఎమ్మెస్పి లేక, రుణ మాఫీ లేక ఆత్మ హత్యలకు పాల్పడడం, ప్రశ్నించిన వాళ్ళ ను జైల్లో పెట్టడం, యువతను మతం, కులం మత్తులో ముంచి, మరో మతం వారు వారికి శత్రువులుగా వారి మానసిక బలహీనతల ద్వారా, వారిని. మతోన్మాదులుగా తయారు చేయడం, విద్వేషపు ఉపన్యాసాలు, సందేశాలు ఇస్తూ, ఒక టూల్ కిట్ ద్వారా దేశం ను బీజేపీ,తన ఆర్ఎస్ఎస్ ఎజెండాను, మను వాదం ను విస్తరింప జేసే ప్రయత్నం తప్ప చేసింది ఏమిలేదు! కార్పొరేట్ లకు లాభం, సామాన్యులకు నష్టం కలిగించే విధంగా పీఎం మోడీ వ్యవహారించారు.




**ఎన్నికల్లో గెలువడానికి అదాని, అంబానీ!**

ఎన్నికల్లో గెలువడానికి పీఎం మోడీ బహురూపుల మాటలు మాట్లాడుతున్నారు. అంబాని, అదాని పేర్లను వాడుతున్నారు. బీజేపీ హయాంలోనే ఏడు, ఎనిమిది లక్షల కోట్ల ఆస్తికి ఎదిగిన అదాని, అంబాని ల మీద మొట్ట మొదటి సారి పీఎం నరేంద్ర మోడీ కాంగ్రెస్ కు ఫండింగ్ చేసారని చాలా పెద్ద ఆరోపణ చేశారు. ఇన్ని ఏండ్లు వారి తో స్నేహం మీద, మొత్తం దేశం సంపదను వారికి పీఎం మోడీ దోచి పెడుతున్నారని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆరోపణలు చేసినా, హిడెన్ బర్గ్ రిపోర్ట్ బయటకు వచ్చినా, రాఫెల్ కుంభకోణం వెలుగు చూసినా, పెగసిస్ లాంటి విషయాలలో కూడ నోరు తెరువని పీఎం మోడీ, ఇప్పుడు ఆకాస్మత్తుగా అదాని, అంబానీ పేర్లు ఎత్తి కాంగ్రెస్ పార్టీ కి వీరు ఇద్దరు ఒక చాపలో చుట్టి టెంపోలో డబ్బు పంపారాని ఆరోపించడం విడ్డూరం అయిపోయింది. ఆయన గుజరాత్ సీఎంగా ఉన్న నాటి నుంచి మొన్న పీఎం అయ్యాక కూడ అదాని ని వెంటేసుకుని, అదాని విమానం లో ప్రయాణం చేసి, విదేశాల్లో కూడ అదానికి చాలా పనులు ఇప్పించిన ఆరోపణలు పీఎం మోడీ మీద ఉన్నాయి. ఇటీవల అంబానీ కొడుకు ఎంగేజ్మెంట్ సందర్భంగా ప్రత్యేక ఎయిర్ పోర్ట్ తదితరములు నిర్మించారు. 2014 లో కేవలం 25 వేల కోట్లనుంచి 27 కోట్లు ఉన్న వీరి ఆస్తులు 7 నుంచి 8 లక్షల కోట్లు అయ్యింది. ప్రపంచం లోని అతి పెద్ద కుబేరుల జాబితాలో కి అంబానీ, అదానీలు చేరారు. దీనికంతా కారణం పీఎం నరేంద్ర మోడీ మాత్రమే అని జగమెరిగిన సత్యం! అలాంటిది ఇప్పుడు సడెన్ గా తన దోస్తుల మీద పీఎం ఆరోపణలు, అది కూడ కాంగ్రెస్ కు ఫండింగ్ చేసారు అనడం, వ్యూహమా? లేక పోతే నిజంగానే ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, తర్వాత బోడ మల్లన్న కథ నా?నిజమే అయితే బెడిసిందా? ఎక్కడ బెడిసింది? ఇక అంబాని, అదాని ల మీద ఐటి, సిబిఐ, ఈడీ దాడులు చేస్తారా?చేస్తే వారి స్కాం లు బయట పెట్టడానికి తాము రెడీ అంటున్నది కాంగ్రెస్! మొత్తానికి 'ఎలాగూ బీజేపీ పడవ మునుగు తున్నది, ఆ మునిగేది ఏదో దోస్తులను తీసుకుని మునుగుదాం! అని మోడీ అనుకోవడం లేదు కదా? అనే చర్చ కూడ జరుగుతున్నది. బీజేపీ శ్రేణులు ఎవరు కూడ అదాని, అంబానీ ల మీద పీఎం చేసిన ఆరోపణల మీద ఒక్క మాట మాట్లాడుత లేరు!పీఎం మాట్లాడిన ప్రతీ మాటను, అది అబద్దం అయినా, అంది పుచ్చుకుని ట్రోల్ చేసే మంత్రులు, నేతలు సైతం ఆశ్చర్యం గా ఉన్నారు, అనిపిస్తున్నది. మోదీజీ తో మోదీజీ హై! ఆయన తానే అంటే తందాన అనాల్సిందే కదా! చూద్దాం!పీఎం ఇంకా ఎన్ని అబద్దాలు మాట్లాడుతారో! వెయిట్ అండ్ సీ!

**మోడీ వర్సెస్ రాహుల్ గాంధీ! అట!**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ని పప్పు అంటూ, ఇంకా షేహజాదా! అంటూ రక రకాల విమర్శలు చేయడం చానా రోజులుగా బీజేపీ పనిగా పెట్టుకున్నది. ఆయన కు ఒక కేసులో రెండేండ్లు శిక్ష పడితే, ఆయన అప్పీల్ కు పోక ముందే 24 గంటల్లో హడావిడిగా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసి, ఇల్లు ఖాళీ చేయించారు. ఆయన నాలుగు వేల కిలోమీటర్ ల భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నపుడు ఎన్నో ఆటంకాలు, కల్పించారు. విమర్శలు చేశారు. అసహ్యంగా కామెంట్స్ చేశారు. అన్నింటిని ఆయన త్రోసి రాజని దేశంలో నేల మీది సామాన్యులను దగ్గర గా కలిసి, వారితో మాట్లాడి, వారి బతుకుల ను అధ్యయ నం చేసాడు. రైతులు, యువకులు, విద్యార్థుల, మహిళల, వృద్ధుల సమస్యలను వారితో మమేకం అయి తెలుసు కున్నాడు.ఆ తర్వాత మరో 4 వేల కిలోమీటర్ ల బస్సు యాత్ర నిర్వహించాడు, రాహుల్, విద్వేషాల మార్కెట్ లో ప్రేమ దుకాణం ఓపెన్ చేసాడు,ఆయన ఆత్మీయత, ప్రేమ సందేశం ముందు మతోన్మాద విద్వేశాల ఉపన్యాసాల ను జనం తిరస్కరిస్తూ వచ్చారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల లో విడుదల చేసిన మ్యానుఫాస్టో ను జనం ఆదరించడం ను, హామీలను నమ్మడం ను పీఎం మోడీ జిర్ణించుకునే పరిస్థితి లో లేరు! ఆయనకు ఓటమి భయం పుట్టింది. అందుకే అసలు కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో లేని విషయాలను, కాంగ్రెస్ గెలిస్తే హిందూ మహిళల తాళి బొట్టులను లాక్కుని ముస్లింలకు ఇస్తారని, చాలా దిగజారుడు మాట మాట్లాడి పీఎం మోడీ అబాసు పాలు అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య పేద మహిళకు, గృహిణికి నెలకు 8,500 రూపాయలు, ఏటా లక్ష వారి ఖాతాల్లో వేస్తామని,50 శాతం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇస్తామని,30 లక్షల ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేస్తూ, డిప్లొమా, డిగ్రీ, ఐటిఐ తదితరములు చదివిన నిరుద్యోగులకు ఏడాది పాటు లక్ష రూపాయలు ఇచ్చి అప్రంటిషిప్ చేయించే విధంగా ఒక పథకం ఉంటుందని, సైన్యంలో బీజేపీ తెచ్చిన తాత్కాలిక కేవలం నాలుగున్నర ఏండ్ల కాంటాక్ట్ ఉద్యోగ విధానం ను రద్దు చేసి, గతంలో మాదిరి పర్మనెంట్ నియామకం చేపట్టడం లాంటి అంశాలతో బీజేపీ పరేషాన్ లో పడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మ్యాను ఫాస్టో మీద తప్పుడు ప్రచారం చేయడమే కాదు! లేనిది ఉన్నట్లు ప్రచారం చేయడం ను ప్రజలు గమనించే సరికి అంతు చిక్కక పీఎం మోడీ ఇప్పుడు అదాని, అంబానీ ల పేర్లు ఎత్తి వాళ్ళను బద్నాం చేసే పనికి పూనుకున్నారు. అది కూడ వర్క్ అవుట్ అయినట్లు కనిపించడం లేదు!రాహుల్ గాంధీ కి,పెరుగుతున్న ఆదరణ తో పాటు పెరుగుతున్న నమ్మకం ను గమనించిన హోమ్ మంత్రి అమిత్ షా ఈ ఎన్నికలు మోడీ వర్సెస్ రాహుల్ గాంధీ అంటున్నారు. నిజానికి ఈ ఎన్నికలు ప్రజలకు, తానా షాహీ లకు వ్యతిరేకంగా, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వ్యతిరేకులకు వ్యతిరేకం గా, ఈ దేశం ఆత్మ ను ( రాజ్యాంగం) పరిరక్షించు కోడానికి జరుగుతున్న ఎన్నికలు అనక తప్పదు! ఆజ్ నహీ తో ఫిర్ కభీ నహీ!( ఇప్పుడు కాకుంటే మరెప్పటికి సాధ్యం కాదు ) అందుకే ప్రగతి శీల శక్తులు, ముఖ్యంగా ఎర్ర జెండాలు ఇప్పుడు ఇండియా కూటమి ని, ఆ కూటమి లోని కాంగ్రెస్ సహా ఇతర పార్టీ ల అభ్యర్థులను బలపరచడమే కాదు, వారి గెలుపు కోసం, కలిసి, విడిగా చేస్తున్న కృషి వెల కట్టలేనిది, అని పేర్కొనక తప్పదు!



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

# మిల్లెట్లు అనారోగ్యాన్ని చంపే బుల్లెట్లు

*చిరు ధాన్యాలలో సజ్జలు, రాగులు, కొర్రలు, సామలు, జొన్నలు, అరికెలు ముఖ్యమైనవి. ఇవి చిరుదాన్యాలే కాదు,' సిరి ' ధాన్యాలు కూడా. మన దేశం 2018 సంవత్సరాన్ని మిల్లెట్ల సంవత్సరంగా జరుపుకుంది. డెబ్బై దేశాల మద్దతుతో భారతదేశం ప్రతిపాదనపై యు యన్ జనరల్ అసెంబ్లీ 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది.*

సింధు లోయ నాగరికత కాలంలో వినియోగించిన ధాన్యాలుగా ఆధారాలు కలిగి భారతదేశంలో సాగు అయిన మొదటి పంటలలో 'మిల్లెట్' ఒకటి. మిల్లెట్లు అత్యంత పురాతనమైన ఆహారాలలో ఒకటి. ఇవి చిన్నవిత్తనాల గడ్డి జాతికి చెందిన పంటలు. వీటిని హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో సాగుచేస్తున్నారు. 130 కంటే ఎక్కువ దేశాలలో వీటిని పండిస్తున్నారు. దేశ వ్యవసాయ సంస్కృతిలో ఇవి ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. మన దేశంలో చిరుధాన్యాలన ఖరీఫ్ కాల పంట. ఇతర సారూప్య పంటల కంటే వీటికి తక్కువ నీరు పెట్టుబడులు చాలు. ఇవి కరువును తట్టుకొని శుష్క పాక్షిక శుష్క ప్రాంతాలలో పండుతాయి. మిల్లెట్‌లు ఆసియా ఆఫ్రికా అంతటా అర బిలియన్ కంటే ఎక్కువ మందికి సాంప్రదాయ ఆహారంగా పరిగణించబడుతున్నాయి. జీవనోపాధిని సృష్టించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రపంచ వ్యాప్తంగా ఆహారం పోషక భద్రతను కల్పించే చిరుధాన్యాలు ఎంతో ముఖ్యమైనవి. ఎరువులు పురుగు మందులు తక్కువ రసాయనలతో పండిస్తారు. ఆరోగ్యానికి ఎంతో మంచివి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అంటారు. భారతదేశంలో మిల్లెట్ వినియోగాన్ని పెంచడం ద్వారా పోషకాహారాన్ని మెరుగుపరచడం, పేదరికం, ఆకలిని తగ్గించడం సాధ్యపడుతుంది. రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడం ద్వారా జీవనోపాధి మెరుగుపడుతుంది. 2030 నాటికి సాధించాల్సిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో జీరో ఆకలి, మంచి ఆరోగ్యం శ్రేయస్సు, మంచి పని ఆర్థిక వృద్ధి, బాధ్యతా యుతమైన వినియోగం ఉత్పత్తి, వాతావరణ మార్పు, భూమిపై జీవితం అనే ఆరు లక్ష్యాలను చేరుకోడానికి ఇవి దోహదపడుతున్నాయి.



**ఆరోగ్యప్రయోజనాలు :** మిల్లెట్లు రెండు సంవత్సరాలుకు పైబడి నిల్వ చేయవచ్చు. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. బి, ఇ, కె విటమిన్లు ఎక్కువ. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ. ఇనుము, జింక్, కాల్షియం వంటి ఖనిజాలను కలిగిఉంటాయి. ప్రతి 100 గ్రాముల వండిన మిల్లెట్లలో సుమారు 3.51 గ్రా. ప్రోటీన్, 23.7 గ్రా. కార్బోహైడ్రేట్, 1.3 గ్రా. డైటరీ ఫైబర్, 44 మి.గ్రా మెగ్నీషియం, 0.161 మి.గ్రా రాగి,100 మి.గ్రా భాస్వరం, 0.272 మి.గ్రా మాంగనీస్ కలిగి ఉంటాయి. ఉదరకుహర వ్యాధి రోగులు తినవచ్చు. బరువు, అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. మెగ్నీషియం ఉండడం వలన గుండెకు మంచిది. అమైనో ఆమ్లం, ట్రిప్టోఫాన్ అధిక సాంద్రత కారణంగా మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉండడం వలన దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను అణిచివేస్తాయి. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతాయు. యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబయల్ చర్యకు మద్దతు ఇస్తాయి.

**ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ:** శ్రీ అన్న అంటే అన్ని ఆహార ధాన్యాలలో ఉత్తమమైనది అని అర్థం. జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద ఆహారధాన్యాల ఉత్పత్తిని అదనంగా 25 మిలియన్ టన్నులకు పెంచే లక్ష్యాలలో మిల్లెట్ల వాటా రెండు మిలియన్ టన్నులు లేదా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 8 శాతంగా ఉంది. పోషణ్ అభియాన్ క్రింద శ్రీ అన్న పథకం చేర్చబడింది. శ్రీ అన్న ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ 28 రాష్ట్రాలు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలోని అన్ని జిల్లాలలో జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద ఉప-మిషన్‌ను అమలు చేస్తోంది. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ శ్రీ అన్న కోసం సీడ్ హబ్ లను ఏర్పాటు చేసింది. అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్లలో శ్రీ అన్నను ప్రోత్సహించడానికి రాష్ట్రాల్లో మిల్లెట్ మిషన్లను ప్రారంభించాయి. 'శ్రీ అన్న'కు భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చడానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ పరిశోధనలు సాంకేతికతలను పంచుకోవడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ హైదరాబాద్‌ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రకటించారు. ఎగుమతుల ప్రమోషన్ మార్కెటింగ్ అభివృద్ధిని సులభతరం చేయడానికి అంతర్జాతీయ మార్కెట్‌లో శ్రీ అన్నను ప్రోత్సహించడానికి ఎగుమతి ప్రమోషన్ ఫోరమ్ ఏర్పాటు చేయబడింది.

**ఎగుమతులు - వ్యూహాలు:** ప్రపంచవ్యాప్తంగా 139 దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. 2021-22 సంవత్సరంలో భారతదేశం నుండి 64 మిలియన్ యుయస్ డాలర్లు విలువగల మిల్లెట్లను ఎగుమతి చేశారు. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2023 ఏప్రిల్ - డిసెంబర్ కాలంలో మిల్లెట్ ఎగుమతులు 12.5% పెరిగాయి. ఎగుమతి చేసే మొదటి పది దేశాలలో లిబియా, ట్యునీషియా, మొరాకో, యుకే,యెమెన్, ఒమన్ అల్జీరియాలు ఉన్నాయి. 2022-23లో 608.12 కోట్ల విలువైన మిల్లెట్స్ , మిల్లెట్ సంబంధిత ఉత్పత్తులను ఎగుమతి చేశారు. 2025 నాటికి ప్రపంచ స్థాయిలో 100 మిలియన్ల యుఎస్ డాలర్ల లక్ష్యాన్ని సాధించడానికి మిల్లెట్లు, దాని విలువ ఆధారిత ఉత్పత్తులతో విస్తరించేందుకు ఒక బలమైన వ్యూహాన్ని రూపొందించింది.



**డీజే మోహన్‌రావు**
**అధ్యాపకులు, శ్రీకాకుళం**
**8247045230**

## ఆహా! ప్రకృతి ఎంత రమణీయం!!

కొండలోయల్లో
సెలయేళ్ళ గల గలలు
మయూరాల వయ్యారి నడకలు
పురి విప్పిన అందాల హొయలు.
ఆహా! ప్రకృతి ఎంత రమణీయం!!
గోరింకలు రామచిలుకల చిలకపలుకులు
కోయిలమ్మల కుహూ కుహూలు
గువ్వల జంటల గుసగుసలు.
ఆహా!ప్రకృతి ఎంత రమణీయం!!
ఒడి నిండా జలధారల మేఘమాలలు
మేఘాల తాకిడితో వృక్షాల చిగుళ్ల
సయ్యాటలు.
ఆహా ! ప్రకృతి ఎంత రమణీయం!!
లేళ్ల చెంగు చెంగు పరుగులు
కుందేళ్ల కుప్పి గంతులు
నాగుల జంటల కొంటె
విన్యాసాలు
ఆహా! ప్రకృతి ఎంత
రమణీయం!!
ముదపుటేనుగుల
ఘీంకార నాదాలు
పెద్దపులుల
గాండ్రింపులు
వడ్రంగి పిట్టల టక్క టక్క శబ్దాలు.
ఆహా! ప్రకృతి ఎంత రమణీయం!!
ఆకుపచ్చని చీరసింగారింపుల కారడవి
అమావాస్య రాతిరి మిణుగురుల
మిళమిళలు
ఆహా! ప్రకృతి ఎంత రమణీయం!!
ఏవీ ఎక్కడ?
ఏవీ ఎక్కడ?
మయూరాలెక్కడ?
చిలుకా..గోరువంకల జంటలెక్కడ?
నాగుల..నాట్యాలెక్కడ?
వాగుల..పులుల జాడెక్కడ?
ఊరిడిసిన ఊరపిచ్చుకలు
అడవినిడిసిన కోతుల మందలు
ఏవీ మేఘాల జలధారలు?
ఏదీ ఎక్కడ?
కాన రాదే ప్రకృతి రమణీయత??
మనిషి స్వార్థపూరిత విషకోరల..
ప్రకృతి ధ్వంసమయ్యే గదా!!



**గూళ్ల వెంకటయ్య**
**ప్రధానాచార్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంగపేట**
**99633 08744**

## వజ్రాయుధం

ఓటు వేయి తమ్ముడా ఆ ఆ...
లేటు చేయకు చెల్లెలా ఆ ఆ...
ఓటు వేయి తమ్ముడా ఆ ఆ...
లేటు చేయకు చెల్లెలా ఆ ఆ...
ప్రజాస్వామ్య రక్షణకై నడుం కట్టు సోదరా
ఓటు వేయి తమ్ముడా ఆ ఆ...
లేటు చేయకు చెల్లెలా ఆ ఆ...
ప్రజాస్వామ్య రక్షణకై నడుం కట్టు సోదరా
ఆ ఆ ఆ ఓ ఓ ఓ...
ఓ హెూ ఓ ఓ...
అన్యాయం అక్రమాలే ఇంక సహించ వద్దురా
ఆ ఆ ఆ...
అవినీతి బంధుప్రీతి దరికి రానీయొద్దురా
ఆ ఆ ఆ...
అన్యాయం అక్రమాలే ఇంక సహించ వద్దురా
అవినీతి బంధుప్రీతి దరికి రానీయొద్దురా
నోటు వద్దు బాటిలొద్దు
ఫుడ్డు వద్దు గిఫ్ట్ లొద్దు
నీతిగ నువ్వుండరా
జాతి వెలుగు నీవురా
ఆ ఆ ఆ ఓ ఓ ఓ...
ఓ ఓ ఓ...
ఆ పార్టీ ఈ పార్టీ అని తేడాలే చూడక
నీకు నచ్చిన మంచి వారు
నీకు మేలు చేయు వారు
వుంటే ఓటేయరా లేదా నోటా కేయరా
లేదా నోటా కేయరా
రాజ్యాంగం ప్రకారం పాలించే నాయకులకే
పాలించే నాయకులకే
నీకు నచ్చిన మంచి వారు
నీకు మేలు చేయు వారు
వుంటే ఓటేయరా లేదా నోటా కేయరా
వుంటే ఓటేయరా
లేదా నోటా కేయరా ఓటు వేయి తమ్ముడా
లేటు చేయకు చెల్లెలా
ప్రజాస్వామ్య రక్షణకై నడుం కట్టు సోదరా
ఆ ఆ ఆ ఓ ఓ ఓ...
నా దేశం నా రాష్ట్రం
నా దేశం నా రాష్ట్రం
నాదేనని భావించి
నాదేనని భావించి
జన జాగృతి కలిగించి
దేశ భక్తి రగిలించి
దేశ భక్తి రగిలించి
ప్రతి ఒక్కరు ఓటువేసి
తమ బాధ్యత నెరవేర్చి
తమ బాధ్యత నెరవేర్చి
ధీరుడై ఓటరుండాలీ
దారుణాల నరికట్టాలీ
ఓటు మహిమే చూపించాలి
నోట్ల పంపిణీ ఆపించాలి
ఓటే వజ్రాయుధం
ఓ ఓ ఓ ఓ...
విశ్వ జ్ఞానమా... విశాల హృదయమా....
భారత రాజ్యాంగ సృజన శీలుడా...
అభినవ బుద్ధా అంబేద్కరుడా...
అందుకో జై భీము లందుకో బాబా
అందుకో జై భీము లందుకో బాబా
'మహాత్మా 'ఫూలే ప్రియ శిష్యుడా...
'భారత రత్న' యశోభూషణుడా
ఓ ఓ మనువాదులకే వణుకు పుట్టించిన వాడా
మట్టి మనుషులకూ ఓటు హక్కు కల్పించిన వాడా
వడ గాడ్పులే భరిస్తాం
వడ దెబ్బలే సహిస్తాం
ఉక్క పోత వరిస్తాం
హక్కుల్ని సాధిస్తాం
నిశ్చయంగ నిర్భయంగ మా ఓటే వేసేస్తాం
నిశ్చయంగ నిర్భయంగ మా ఓటే వేసేస్తాం
మా ఓటే వేసేస్తాం

**గుండాల నరేంద్రబాబు**
**తెలుగు సాహిత్య పరిశోధకులు**
**శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి,**
**9493235992**

# దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్

తెలంగాణ అమరవీరుల త్యాగానికి, బలిదానాలకు చెల్లించి సోనియమ్మ తెలంగాణ ఎలా ఇచ్చిందో మనమందరం చూసాం. తెలంగాణ ఇచ్చేటప్పుడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రాణ త్యాగాలను ఆపడం కోసం, తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి, తన సొంత పార్టీ వారిని, అఖిలపక్ష పార్టీల వారిని ఒప్పించి, మెప్పించి, తెలంగాణ ఇచ్చి తీరింది. ఇంకెన్ని ప్రాణాలు పోయినా, ఇంకెంతకాలం పోరాటం చేసినా, తెలంగాణ వచ్చేది కాదు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆమెకు జరిగిన మోసం, జరిగిన నష్టం పూడ్చలేనిది. ఆమెలో మనోధైర్యం నింపుటకు, తెలంగాణ ప్రజానీకం తరఫున, ఉద్యమకారుల తరఫున ఆమెకు ఒక లేఖ రాయడం జరిగింది. అప్పుడు ఆమె నన్ను ఆహ్వానిస్తే, నేను వెళ్లి ఆమెను ఒక శాలువాతో సన్మానించి, ఆమె పోర్ట్రైట్ పై "సేవియర్ ఆఫ్ తెలంగాణ సోల్స్" అని నా దస్తూరితో రాసి ఆమెకు బహుమానంగా సమర్పించాను. ఆమెవైపు నుండి, వారి పార్టీ వైపు నుండి నాకేమైనా కావాలో అడిగింది. రాని తెలంగాణ ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పడానికే వచ్చాను, సమయం వచ్చినప్పుడు నేను, తెలంగాణ ప్రజలం మీ రుణం తీర్చుకోవడమే ఇక బాకీ ఉన్నదని చెప్పాను. అప్పుడు ఆమెకు నేను ఇచ్చిన మాట గుర్తుకొచ్చి, నా మనసాగలేక ఈరోజు నేను అమరవీరుల స్తూపం వద్ద నిలబడి అమరవీరుల సాక్షిగా, తెలంగాణ ఇచ్చిన సోని అమ్మకు రుణం తీర్చుకునే ఈ సదవకాశాన్ని, సోనియమ్మ కాంగ్రెస్కు ఓటు వేసి తెలంగాణ ప్రజానీకం సోనియమ్మ రుణం తీర్చుకోవాలని విజ్ఞప్తి చేశాను. మన దేశ, మన రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలన్నా , రాజ్యాంగం యధావిధిగా కొనసాగాలన్నా, సోనియమ్మ కాంగ్రెస్కు ఓటు వేసి ఇండియా కూటమి ప్రభుత్వంలోకి వస్తేనే,ఇది సాధ్యమని ప్రగాఢ నమ్మకంతో ఉన్నాను. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్, మన రాజ్యాంగానికి అనుగుణంగా విధివిధానాలు ఉన్న పార్టీ కాంగ్రెస్, ఏమైనా అవకతవకలు ఉన్నా, భవిష్యత్తులో ప్రక్షాళన చేసుకోవచ్చు అని చెప్పడం జరిగింది. నా పేరు సయ్యద్ రఫీ తెలంగాణ ఉద్యమంలో ఆక్టివ్ గా పాల్గొన్నాను. తెలంగాణ ఉద్యమ సినిమా "ఇంకెన్నాళ్లు" దర్శక నిర్మాతను. నాతోపాటు తెలంగాణ జన పరిషత్ కార్యదర్శి భార్గవ కూడా పాల్గొన్నారు.







**సయ్యద్ రఫీ**
**9966025325**

# ముగిసిన ఎన్నికల ప్రచార హోరు

## ఎట్టకేలకు మూగబోయిన మైకులు

**శేరిలింగంపల్లి, మే 11(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో గత 56 రోజులుగా కొనసాగిన ఎన్నికల ప్రచార హోరుకు ఎట్టకేలకు శనివారం సాయంత్రం తెరపడింది. దీంతో శేరిలింగంపల్లి సహా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా... డీజేలా దరువులు... మైకుల మోతలు... పార్లమెంట్ అభ్యర్థుల ప్రసంగాలు, వారికోసం జాతీయ స్థాయి నాయకులు, స్టార్ కంపైనర్ల మద్దతు ప్రసంగాలు, ఉపన్యాసాలు, కార్యకర్తల నినాదాలు..అభిమానుల జేజేలు..ఎట్టకేలకు మూగబోయాయి. దీనికి అనుసంధానంగా మైకులు కూడా మూగబోయి ప్రశాంతతతో కూడిన నిశ్శబ్దం ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్రాన్ని కమ్మేసినట్టు అయ్యింది! రోజూ ఉదయం లేచింది మొదలు హీనపక్షంగా రాత్రి పది గంటల వరకు ఆయా పార్లమెంటు నియోజకవర్గాలలో ప్రధాన పార్టీలతోపాటు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు...తామేమీ తక్కువ తినలేదని స్వతంత్ర అభ్యర్థులు..పోటా పోటీగా దంచి కొట్టిన ఉపన్యాసాలు..ఉద్రూతలూగించిన స్పీకర్లు, సౌండ్ బాక్సుల సైరన్ మోతలు ఎన్నికల నియమావళి గీసిన లక్ష్మణ రేఖవద్ద శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఒక్కసారిగా ఆగిపోయాయి.

**అసలు కథ మిగిలిన 48 గంటలే..**

ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్యుడి ఓటుకు ఎంత విలువ ఉంటుందో అందరికీ విధితమే. ఇక కేవలం ఓటింగ్ సమయానికి ముందున్నది 48 గంటలే...! ఇప్పటివరకు సాధారణంగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు రోడ్లపై ప్రచారం.. ఇంటింటి ప్రచారం...కరపత్రాల ద్వారా ప్రచారం..తమ అధినేతల ద్వారా ప్రచారం..చివరకు కుటుంబ సభ్యుల ద్వారా ప్రచారాన్ని నిర్వహించిన అభ్యర్థులు తమ పార్టీ గుర్తును చూసో..తాము చేపట్టిన అభివృద్ధిని చూసో..తమ ప్రభుత్వ పెద్దలు ప్రకటించిన మేనిఫెస్టోలను చూసో తమకు ఓటేయాలని ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించడం తెలిసిందే. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం దాదాపు 48 గంటల ముందే ఎన్నికల ప్రచారాన్ని ముగించడంతోపాటు ఓటరును ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా అట్టదిట్టంగా వ్యవహరించే ఆనవాయితీ ఉన్నప్పటికీ ఎక్కడైనా సర్వసాధారణంగా జరిగే తంతు ఏమిటంటే ఇన్ని రోజుల ప్రచారం ఒక ఎత్తు అయితే..ఈ 48 గంటలు బరిలో నిలిచిన అభ్యర్థులకు మరో ఎత్తు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసి అభ్యర్థి యొక్క జయాపజయాలను శాసించగలిగినవి తప్పకుండా ఈ 48 గంటలే...! ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ఆయా పార్టీల అభ్యర్థులు వివిధ మార్గాలలో వివిధ స్థాయిలలో ఓటరు వద్దకు ప్రత్యక్షంగా చేరుకొని నయానో... భయానో అతడిని ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఎన్నికలలో ఓట్ల శాతం పెంచుకొని గెలుపుకు మరింత దగ్గరగా వెళ్లేందుకు ముమ్మర ప్రయత్నం చేస్తుండడం కాదనలేని నిజం.

## గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

**చేవెళ్ల, మే 11 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం అంటూ చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాములు, యువ నాయకులు కావలి వెంకటేష్ బాబు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున పార్లమెంట్ కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, నరేందర్, తరుణ్, మాణిక్యం, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, రవి కిషోర్, సత్యనారాయణ, సుధాకర్, నగేష్, సంజయ్ గౌడ్, దయాకర్, అనంతయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిది, మే 11 (జనం సాక్షి)**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ పర్యవేక్షణలో మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్‌లో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గనికి సంబందించి, ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా, ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ అన్ లైన్ లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన,



మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడత ర్యాండ మైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. ఐదు నియోజక వర్గాలకు గాను 2860 టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి మూడవ ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపిఓ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రజలను నమ్మించి మోసం

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు మే 11 (జనం సాక్షి)**

బిఆర్ఎస్ పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. చేవేళ్లపార్లమేంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు వార్డు ఇంచార్జీ జావిద్ సమక్షంలో రాజివ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలో చేవేళ్ల పార్లమేంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం ఇంటింటిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ అబద్దపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసారని విమర్శించారు. అగస్టు15నాటికి రైతులకు2లక్షల రూపాయల రుణమాఫీ చేయకపోతే ఎమ్మెల్యే మనోహర్ రెడీ రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. గత 10ఎల్ల బిఆర్



ఎస్ పాలనలోనే ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, రాము, మమత, అనిత, సుజాత, రేణుక, అంజిలమ్మ, అయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ముస్లిం మైనారిటీల పూర్తి మద్దతు

**చేవెళ్ళ, మే 11 (జనం సాక్షి)**

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ళ నియోజకవర్గం ముస్లిం మైనార్టీల ప్రెస్ మీట్ నిర్వహించారు. చేవెళ్ల మండలంలోని బర్కల రాంరెడ్డి ఫామ్ హౌస్‌లో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ గని అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. చేవెళ్లలో ముస్లింల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి ముస్లింల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆసంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాంబాబు యాదవ్, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాసాని జ్ఞానేశ్వర్ 96 బలహీన వర్గాల కులాలను ఐక్యం చేసి వారి అభ్యున్నతికి



కోసం కృషి చేశారని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంటులో 15 సంవత్సరాల తర్వాత ఒక బీసీ నాయకుడికి అవకాశం వచ్చిందని పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీలంతా ఏకమై బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌లో భారీ మెజార్ తో గెలిపించుకోవాలన్నారు. కాసానిని గెలిపించి చేవెళ్ళను అభివృద్ధి కోసం చేసుకుందామని అన్నారు. బీసీలను రాజకీయంగా అణచివేస్తున్న పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీతోనే ముస్లింల సంక్షేమ అభివృద్ధి సాధ్యమన్నారు. 17 ఎంపీ స్థానాలలో ఐదు ఎంపి స్థానాలు బీసీలకు కేటాయించి బీసీల పట్ల కెసిఆర్ చిత్తశుద్ధిని చూపించారన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీకే ముస్లింల అండగా నిలబడి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ ఉప సర్పంచ్ జాఫర్, శంకర్పల్లి మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఆరిఫ్, సయ్యద్ అక్రమ్, సమీర్, పెయిమ్ సయున్దిన్, ఈర్లపల్లి మొయినుద్దీన్, వివిధ మండలాల గ్రామాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



## రాగిడి గెలుపు ఖాయం

### మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్

**కీసర, మే 11 (జనం సాక్షి)**

రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ కొత్త శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల భాగంగా శనివారము దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆర్ జి కె కాలనీలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు వేసినవారికి వండర్లాలో 20 శాతం తగ్గింపు

**ఖైరతాబాద్, మే 11 (జనం సాక్షి) :**

ఓటింగ్ ఆవ శ్యకత పట్ల అవగాహన కల్పించటంలో భాగంగా భారత దేశంలోని అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పా ర్కు అయిన వండర్లా హాలిడేస్ లిమిటెడ్, తాము ఓటు వేసినట్లుగా ఎన్నికల అధికారులు వేసే సిరా గుర్తును చూపించే కస్టమర్‌లకు తమ హైదరాబాద్ పార్క్‌కి టిక్కెట్‌లపై 20 శాతం తగ్గింపును అందిస్తా మని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్ట ర్ శ్రీ అరుణ్ చిట్టిలపిల్లి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వండర్లా హైద రాబాద్ పార్క్‌లో మే 13, 14, 15 తేదీల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు ఈ ఆఫర్ వర్తిస్తుందన్నారు. ఆఫర్‌ను పొందేందుకు, పార్క్ ప్రవేశ ద్వారం వద్ద సిరా వేసిన వేలును చూపవలసి ఉంటుందన్నారు. బాధ్యతగల పౌరులుగా ఓటు వేయడం మన కర్తవ్యం అన్నారు. ఓటు వేయమని వ్యక్తులను ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం తాము వేసిన అతి చిన్న అడుగు అన్నారు.

## ఓటుతో దేశ భవిష్యత్తును మార్చవచ్చు

### మైనారిటీ రాష్ట్ర నాయకుడు నజీరుద్దీన్

**కూకట్ పల్లి మే 11(జనం సాక్షి):**



ఓటుఅనే ఆయుధంతో దేశ భవిష్యత్తును మార్చవచ్చని, ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కని ఓటు కలిగి అన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ, నిరుద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నజీరుద్దీన్ (నజీర్) అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 13వ తేది సోమవారం రోజున తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకో వాలన్నారు. వరసగా వస్తున్న సెలవులను దృష్టిలో పెట్టుకొని విహారయాత్రలకు, ఇతర ప్రదేశాలకు వెళ్లరాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో మనం వేసే ఓటే కీలకమన్నారు. తెలంగా ణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణ ప్రాంతాలలో చాలా తక్కువ ఓటింగ్ శాతం నమోదు అయ్యిందని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకున్న చైతన్యం పట్టణ, నగర ప్రాంత ఓటర్లకు లేకపోవడం బాధాకరమని ఈ ఎన్నికలలో అలా జరగకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ టీమ్‌ల కేటాయింపు

**హైదరాబాద్ సిటీ, మే 11(జనం సాక్షి):**

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ నేతృత్వంలో ఆయన ఛాంబర్‌లో ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ సాధా రణ పరిశీలకులు పి ఐ శ్రీవిద్య, డాక్టర్ సరోజ్ కుమార్‌ల సమక్షంలో ర్యాండమైజేషన్ ను నిర్వహిం చారు. జిల్లాలోని హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలు, సికింద్రాబాద్



కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓ లతో కూడిన బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు డిఈఓ పరిశీలకులకు తెలిపారు. జిల్లాలోని 15 అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో మొత్తం 3986 పోలింగ్ కేంద్రాలకు టీములను కేటాయించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, సీఈవో మధుకర్ నాయక్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల పార్లమెంటులో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

**రాజేంద్రనగర్, మే11( జనం సాక్షి)**

రాజేంద్రనగర్ డివిజన్ లో భారీ గా బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ దాదాపు వందల సంఖ్యల బైక్ లతో డివిజన్ లో బైక్ ర్యాలీ రాజేంద్రనగర్ నుండి వీధి వీధినా జై కాంగ్రెస్, జై తెలంగాణ, ఓట్ ఫర్ కాంగ్రెస్, రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, డివిజన్ ఇంచార్జి పలుగు చెరువు మహేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్, వద్రీ లలిత్, దేవిడ్, డివిజన్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రవీణ్ యాదవ్, సాయి ముదిరాజ్, భారత్ రెడ్డి శ్యాం, ఉమా మహేశ్వరి, పెండ్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత
- 2400 పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 11 (జనం సాక్షి)**

హెచ్ఓపి ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ పేర్కొన్నారు. శనివారం ఎన్నికల భద్రత ఏర్పాట్లపై ఎస్పీ వివరించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు సంభందించి 2400 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు జిల్లా ఎన్నికల అదికారి జిల్లా మొత్తం 144 సెక్షన్ జారీ చేయటం జరిగిందని, ఎక్కడ కూడా ప్రజలు సమావేశాలు, గుంపులుగా ఉండటానికి వీలులేదన్నారు. ఎట్టి పరిస్థితులలో సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. యస్‌హెచ్ఓలు తమ ఏరియాలో గల క్రిటికల్



పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి ఎన్నికల ప్రచారానికి వచ్చిన వారు కూడా స్థానికంగా ఉండటానికి విలులేదని, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, హొటళ్ళలో ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం, ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి జిల్లా ప్రజలను కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టి, ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరిగిన వెంటనే 1950, లేదా సి-విసీల్ నందు నందు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.




## ఉద్యోగులు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

- ఎన్నికల విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 11 (జనం సాక్షి)**


ఉద్యోగులందరూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. లోక్ సభ సార్వత్రిక ఎన్నికల విధులలో నియమించిన ఉద్యోగులందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రిసైడింగ్ అధికారులు(పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓ), ఇతర పోలింగ్ అధికారులు(ఓపీఓ)లకు సూచించారు. అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల వరకు రిపోర్ట్ చేయాలని, రిజర్వ్ పోలింగ్ సిబ్బంది కూడా డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బిజెపి ది మతం కాంగ్రెస్ ది కుల రాజకీయాలు

### ప్రచారసభలలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**శివ్వంపేట మే 11 (జనం సాక్షి):**

బిజెపి పోనిది మత రాజకీయాలు, కాంగ్రెసోనిది కుల రాజకీయాలు వారికి ఏనాడు ప్రజా సంక్షేమం పట్టదనీ ఒకడు బెబ్బెబ్బె అంటే మరొకడు మేమేమే అంటున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా శనివారం ఆమె టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి శివ్వంపేట మండల పరిధిలోని సామ్యతండా, మార్లగడ్డతండా, తుక్యతండా, గేమ్ సింగ్ తండా, నానుతండా, బిక్యతండా, తాళ్లపల్లి తండా, కాలేరంతండా, సీతారాం తండా, జగ్యతండా, భీమ్లాతండా, శంకర్ తండా, తౌర్యతాండలలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తు పై ఓటేసి వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం జరిగిన సభలలో ఎమ్మెల్యే



సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళకు నెల, నెల 2 వేల 5 వందల రూపాయలు, రైతుభరోసా ద్వారా ఎకరాకు 15 వేల రూపాయలు, భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, పంటలకు మద్దతు ధరతో పాటు 5 వందల రూపాయల బోనస్, పేదింటి ఆడపిల్లల పెండ్లికి కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం అందిస్తానని, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని కళ్ళబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసం చేసిందని ఆమె మండిపడ్డారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటేసి వెంకట్రాంరెడ్డిని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి, తూము కృష్ణారావు, ఎంపీటీసీలు గుగులోత్ గోవింద్, మర్రి సత్తిరెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, అనూష అశోక్ గౌడ్, చంద్రకళ శ్రీశైలం యాదవ్,కల్లూరి వెంకటేష్, నాయిని వేమారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తాటి కిష్టయ్య, ఎంచర్ల కుమార్ యాదవ్, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో మే 11 (జనం సాక్షి)**

మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ ఐడీఓసీలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, మూడు జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సిబ్బందిని మూడవ ర్యాండ్ మైజేషన్ ద్వారా పోలింగ్ నిర్వహణ విధులు కేటాయించారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలు 11 ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు వెరసి 307 పోలింగ్ కేంద్రాలకు 20 శాతం అదనంతో 1476 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. 369 ప్రిసైడింగ్ అధికారులు, 369 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 738 ఓపీవోలను తీసుకున్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సి.సి.కెమెరాలు, వెబ్ కెమెరాలు, అవసరమైన చోట వీడియో తీయించడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్రంలో బిజెపికి 12 పార్లమెంటు స్థానాలు పక్క

### బజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే

**సంగారెడ్డి ప్రతినిధి, మే 11(జనం సాక్షి)**



రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ 12 పార్లమెంట్ స్థానాలు గెలుచుకోవడం ఖాయమని భాజపా రాష్ట్ర నాయకులు రాజేశ్వర దేశ్పాండే అన్నారు. శనివారం సంగారెడ్డి నియోజకవర్గంలోని ఫసల్ వాది గ్రామంలో బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేనీ రఘునందన్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిజెపి 12 పార్లమెంట్ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఎన్నికల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు పార్లమెంట్ స్థానాలు మెదక్ జహీరాబాద్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచారం రాములు, పాపన్న, సురేందర్, సు రేష్ గౌడ్ హర్షవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,రాష్ట్ర జిల్లా మండల నాయకులు వివిధ మోర్చాల యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

### జిల్లా వ్యాప్తంగా వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి

### నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 11(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ, ఈ నెల 13న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, వాస్తవానికి ప్రతీసారి సాయంత్రం 5 .00 గంటల వరకే పోలింగ్ గడువు ముగిసేదని, ఈసారి దానిని మరో గంట పాటు పొడిగించడం జరిగిందన్నారు. నిర్ణీత సమయంలోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని సూచించారు. 18 నుండి 19 సంవత్సరాల యువతీ, యువకులు, ఓటు హక్కు వినియోగించుకునే సంఖ్య 63,328 ,ఈ నెల 13 న జరిగే పోలింగ్లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలని అన్నారు. ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని దేశలకంటే యువత ఎక్కువగా ఉన్నారని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని, చైతన్యవంతులై వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు.

## జిల్లాలో 144 సెక్షన్ అమలు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో శాంతిభద్రతలకు సంబందించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఈ నెల 11 సాయంత్రం 6:00 గంటల నుండి 14 సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందనీ తెలిపారు. జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దు, అని జిల్లాలో బహిరంగ సభ లు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడి ఉండవద్దు అని సూచించారు.పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దు అని తెలిపారు. జిల్లాలో ప్రజలు ఈ విషయంపైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని, ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే నియోజక వర్గం కానీ ప్రజలు కానీ మొదలైన వారు జిల్లాలో ఉండకూడదని అలా ఉన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోబాలకు గురి చేస్తే అలా గురి చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే సీవిజిల్ ఆప్లో కానీ, 100కి కానీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలి
- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, మే 11 (జనం సాక్షి).**



వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం పార్లమెంటు ఎన్నికల ముగింపు సభలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో బిజెపి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎలాంటి అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టలేదని దేశ ప్రజల సొమ్మును కార్పొరేట్ దిగ్గజాలైన ఆదాని, అంబానీ లకు నరేంద్ర మోడీ హయంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కట్టబెట్టారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడానికి లోటు బడ్జెట్ అని చెప్తారు కానీ కార్పొరేట్ సంస్థలకు మాత్రం 16 లక్షల కోట్ల రూపాయలను రుణమాఫీ చేశారని అందుకే బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు. సోదర భావంతో ఉన్న దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల గొడవలు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం లోక్ సభలో 400 ఎంపీ సీట్లు అడగడానికి కారణం రాజ్యాంగాన్ని మార్చడానికి మరియు రిజర్వేషన్ రద్దు చేయడానికి అని గుర్తు చేశారు. అందుకే ప్రజలందరూ జాగ్రత్తగా ఆలోచించి మే 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు నాగర్ కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి అయిన డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులందరికీ రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆగస్టు 15 వ తేదీ లోపు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని తెలిపారు. రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ఎంతోమంది రైతు ప్రాణాలు పోవడానికి కారణమయ్యిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేస్తుందని అన్నారు. విద్యార్థులు మరియు యువతకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగ ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 30 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. అందుకే లోక్ సభ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, రైతు కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వల్లభాపురం నారాయణరెడ్డి, గంగిరెడ్డి, ఎస్. వెంకటయ్య, రవీందర్ రెడ్డి, బసవరాజు గౌడ్, కావలి మహేష్, ముదిగొండ గోపి, మధు గని శివ, బాల పీర్, ముంత రాజు, సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, డి.మురళి, రామన్ గౌడ్, రామకృష్ణ మరియు తదితర కాంగ్రెస్, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్దపు నిచ్చెనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 11 (జనంసాక్షి):**



ఎన్నో అబద్ధాలతో కల్లబొల్లి మాటలు చెప్పి అబద్ధపు నిచ్చెనతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ను, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలను గద్దె దించాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన మరియు పోలీసులతో బెదిరించి నా భయపడకుండా నా వెంట ఉండి ప్రచారం కొనసాగించారని తెలిపారు. అచ్చంపేటలో నా ముందే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై అధికార కాంగ్రెస్ పార్టీ గొడవకు దిగడం వారి అధికార అహంకారాన్ని తెలియజేస్తుంది అన్నారు. కొల్లాపూర్లో మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడుతూ పోలీసులు చేత బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు. అలంపూర్లో ప్రచారం చేస్తున్న మా కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ప్రచారానికి అనుమతి ఇవ్వలేదని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో అన్ని నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ వారు బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులకు ఫిర్యాదులు చేస్తే సెకండ్లలోనే కేసులు నమోదు అవుతాయని అలాగే మా పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ వారిపై ఫిర్యాదు చేస్తే మాత్రం కేసులు నమోదు చేయలేదని అన్నారు. ఏది ఏమైనా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి అత్యధిక మెజార్టీతో నేను గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు లు బిఆర్ఎస్ కార్యకర్తలను ఎన్ని విధాలుగా భయ పెట్టిన ధైర్యంతో ప్రచారం చేశారని అన్నారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సొంత గ్రామమైన తూడుకుర్తిలో అధికార కాంగ్రెస్ నాయకులు మా పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యం చేయిస్తూ భయాందోళనలకు గురి చేశారని అన్నారు. తూడుకుర్తి గ్రామం తెలంగాణలో ఉన్నదా ఇతర దేశంలో ఉన్నదా అని ప్రశ్నించారు. ఎలాగైనా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మొండి చేసైనా తొండి చేసైనా గెలవాలని చూస్తున్నదని విరుచుకుపడ్డారు. నాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిరంతరం విధేయుడనై ఉంటానని అని, మన ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలను తొలగిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు మరి జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జీ నాగం శశిధర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీపీ నరసింహారెడ్డి లు ఉన్నారు.

## రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని నారాయణ పేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారానికి తెర పడిందని, ఇక సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఎవరైనా మద్యం, డబ్బు, గిఫ్టులు ఇచ్చినట్లు పక్కా సమాచారం ఉంటే జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూం, సి విజిల్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ప్రక్రియలో రాజకీయ పార్టీల నాయకులను భాగస్వామ్యం చేయాలనే ఆదేశాల మేరకు ఈవీఎం రాండమైజేషన్తో మొదలు కొని, స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు కేటాయించి, పోలింగ్ అనంతరం ఈవిఎంలను మహబూబ్ నగర్లోని స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచే వరకు రాజకీయ పార్టీల నాయకుల సమక్షం లోనే ఎంతో పారదర్శకంగా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రొసీడింగ్ అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లకు ఎన్ని ఓట్లు పోలయ్యాయి? పోలింగ్ శాతం వివరాలతో ఒక ధ్రువీకరణ పత్రం ఇస్తారని, మళ్ళీ ఓట్ల లెక్కింపు రోజు(జూన్ 4)న ఆ పత్రంతో పార్టీల నాయకులు కౌటింగ్ కేంద్రానికి వస్తే వాళ్ళ సమక్షంలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. కాగా ఆదివారం ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రం సమీపంలో గల శ్రీ దత్త బృందావన్ బిఈడి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ నుంచి ఇవిఎం, వీవీ ప్యాట్ మిషన్లను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలోనే బయటికి తీసి డిస్ట్రిబ్యూట్ కేంద్రం వద్ద నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుమోహన్, డిపిఆర్ఓ ఎంఎ. రషీద్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశ భవిష్యత్తు

- డికె అరుణను గెలిపించండి
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



దేశ భవిష్యత్తు,ప్రజలకు భరోసా బిజెపితోనేనని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.అభివృద్ధి,దేశ రక్షణ ఒక్క బిజెపికే సాధ్యమని పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణను గెలిపించాలని కోరారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని హరిజన వాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్ను వాటి సరసన నిలబెట్టారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ పరిష్కరించారని అన్నారు.5 వందల ఏళ్లుగా హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీరాముడిని ఎండకు వానకుచలికి గాలికి గుడారం కింద వదిలి పెట్టారని అన్నారు. కానీ నరేంద్రమోడీ శ్రీరామునికి దివ్యమైన మందిరం నిర్మించి ధర్మాన్ని కాపాడారని అన్నారు. బిజెపికి 4వందలకు పైగా సీట్లు గెలిపించి మన మంతా శ్రీ రాముడిని దర్శించుకుని తరిద్దామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్కు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు ఆషప్ప, కృష్ణ, లక్ష్మణ, బాబు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ట పెంచాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**




ఢిల్లీ స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను పెంచాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ నుంచి న్యూటౌన్, వన్ టౌన్, పాన్ చౌరస్తా గడియారం, తెలంగాణ చౌరస్తా మీదుగా ఎర్రసత్యం చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలు వివేకవంతులు, విజ్ఞత కలిగినవారని, సరియైన సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మన పాలమూరు గౌరవం నాడు కరువు జిల్లాగా గుర్తింపు పొందింది, కానీ నేడు ఓ యోధుడి వల్ల ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది , ఆ యోధుడు ఎవరో కాదు మన పాలమూరు ముద్దు బిడ్డ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఒక రాక్షసుడి పాలనకు పాతర వేశారని , ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశి చంద్ రెడ్డిని గెలిపిస్తే మహబూబ్ నగర్ జిల్లా ను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన చెప్పారు. మన పాలమూరు బిడ్డ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల లోపే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారనీ, వచ్చే ఐదు సంవత్సరాలలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని , ఎన్నికల కోడ్ వల్ల కొన్ని పథకాలు ఆగిపోయాయని, ఎన్నికల ముగిసిన వెంటనే మిగిలిన పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్న తరుణంలో ప్రతిపక్షాలు కంగు తింటూ ఏం చేయాలో అర్థం కాక కాంగ్రెస్పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అన్చిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఉమ్మడి మహబూబ్ నగర్ లోని రెండు పార్లమెంట్ సీట్లతో పాటు, రాష్ట్రంలోని అత్యధిక పార్లమెంట్ సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి మనం అండగా నిలిచి వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి , మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన కెసిఆర్, నిరంజన్ రెడ్డి


- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కి మద్దతుగా ముస్లిం మహిళల ప్రచారం
- మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద

**వనపర్తి బ్యూరో మే11 (జనం సాక్షి)**



ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్, నిరంజన్ రెడ్డి పనిచేశారని, మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద అన్నారు. బిఆర్ఎస్ నాయకురాలు హాబీబా, మైనారిటీ అధ్యక్షులు జోహేబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పట్టణములో గత ఆరు రోజులుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. శనివారం 22వ వార్డు నందు వారికి సంఘీభావంగా మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం,మైనారిటీల సంక్షేమం కోసం కెసిఆర్ కృషి చేశారని షాదిముబారక్, రంజాన్ తోఫా, మైనారిటీ గురుకుల పాఠశాలలతో పాటు విద్యార్థినులకు ప్రత్యేకంగా మహిళా కళాశాలలు,పెద్ద యెత్తున షాదిఖానలు,విదేశీ విద్య,ముస్లిం మహిళ కార్మికులకు భీమా వంటి పథకాలు అందజేసారని అన్నారు. నిరంజన్ రెడ్డి మార్గదర్శనంలో ప్రవీణ్ కుమార్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తారని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఏది నిజం?



ఎప్పుడూ చలాకీగా ఉండే బిందు నిర్లిప్తంగా, నిస్తేజంగా కనబడిరది. నిన్న సాయంత్రం కూడా అలాగే ఉంది. అపార్ట్‌మెంట్‌లో అందరితో కలివిడిగా ఉండే బిందుతో కాస్త ఎక్కువ స్నేహమే శాంతికి. ఎదురెదురు ఫ్లాట్స్ అవడం వలనా, ఇద్దరిదీ దాదాపు ఒకే వయసు కావడం వల్ల కూడా. ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నా ఐదారేళ్ళుగా రెండు మూడు రోజులకొకసారైనా కాసేపు మాట్లాడుకోవడం అలవాట్కైంది. అలా మాట్లాడుకోవడానికి ప్రత్యేకించి ఏ అంశం ఉండక్కర్లేదు.

ఇంటి పనుల దగ్గర్నుంచి ఉద్యోగం దాకా, కరివేపాకు దగ్గర్నుంచి మల్కెకోఫ్తా దాకా, అపార్ట్‌మెంట్ అసోసియే షన్ దగ్గర్నుంచి దేశ రాజకీయాల దాకా, కుటుంబ కలహాల దగ్గర్నుంచి మహిళా ఉద్యమాల దాకా ఎన్నో అంశాలు దొర్లిపోతుంటాయి వాళ్ళ మాటల్లో. ఎప్పుడూ నవ్వులే కాని నవ్వులాటలు ఉండవు.

ఎవరి బాధలు ఎలా ఉంటాయో, వాటిని తమ తోనే దాచిపెట్టుకుని బ్కెటికి మామూలుగా కనబడడానికి పడే పాట్ల వల్ల స్త్రీలు మానసికంగా ఎంత ఘర్షణకి లోనవుతున్నారో, వారి ఆరోగ్యాలు ఎలా పాడవుతు న్నాయో ఎన్నోసార్లు మాట్లాడుకున్నారు. స్త్రీలు వారి ఐడెంటిటీని బ్కెటపెట్టకుండానే తమ బాధ ల్ని పంచుకోడానికి హెల్ప్‌లైన్లు ఎంత ఉపయోగ పడుతున్నాయో చెప్పుకున్నారు. ఈ మాటల్లో ప్రశ్నల్ని లేవనెత్తడం బిందు పని, వాటికి సమాధానాలతో పాటు సమస్యల్ని ఒంటరిగా ఎదుర్కోలేన ప్పుడు సహకారం తీసుకోడానికి గల వ్యవస్థల గురించి, విధానాల గురించి చెప్పడం శాంతి పని. మరి శాంతి చేస్తున్న ఉద్యోగం అలాంటిదే కనుక.

గత పదిరోజులుగా శాంతి బిజీగా ఉండి బిందు కనబడినా పలకరింపే కానీ నిలబడి మాట్లాడే సమయం లేకపోయింది. నిన్న, ఇవాళ బిందు వాలకం చూస్తే ఏదో పెద్ద సమస్యలో ఉన్నట్టనిపించి పని పూర్తిచేసుకుని బిందు ఫ్లాట్‌కి వెళ్ళింది శాంతి. ఆదివారం అవ్వడంతో ఆమె భర్త, కొడుకు కూడా ఇంట్లోనే ఉన్నారు. శాంతి రావడంతో అప్పటివరకు టి.వి. చూస్తున్న సౌరభ్ 'హలో ఆంటీ' అని పలకరించి, రెండు మాటలు మాట్లాడి లోపలికెళ్ళిపోయాడు.

అప్పటివరకు ఫోన్ చూసుకుంటున్న బిందు భర్త రాజు ఫోన్ పక్కన పెట్టి 'చాలా రోజుల్కెంది చెల్లెమ్మా ఇలా వచ్చి, ఇవాళ భోజనం ఇక్కడే, బావగార్ని కూడా పిలుస్తా.. అంటూ హడావిడి చేశాడు. 'ఫ్రెండ్సిద్దరూ మాట్లాడుకోండి వంట నేను చేస్తా' అని వద్దన్నా వినకుండా చికెన్ తెస్తానంటూ బ్కెటికెళ్ళాడు. 'భోజనానికి ఇక్కడికే రమ్మని అన్నయ్యతో చెప్పి వెళ్ళు, మర్చిపోకు' అంది వెనకనుండి బిందు. బ్కెటికెళ్ళిన రాజు కనీసం గంటదాకా రాడని ఇద్దరికీ తెలుసు. అందరికీ తల్లో నాలికలా, ఎంతో స్నేహంగా ఉండే రాజుకి ఊరంతా ఫ్రెండ్సే. ఎవ్వరూ తొందరగా వదిలిపెట్టరు మరి.

ఇదంతా సరేకానీ నువ్వలా ఎందుకున్నావో చెప్పు. ఆరోగ్యం బానే ఉందా? ఊర్లో అంతా బానే ఉన్నారా? ఉద్యోగంలో స్ట్రెస్ ఎక్కువయిందా? ప్రశ్నల మీద ప్రశ్నలు వేసింది శాంతి. ఒక్క క్షణం మౌనంగా శాంతిని చూస్తూ 'లోపల కూర్చుందాం రా' అంటూ బెడ్రూంలోకి తీసుకెళ్ళింది. 'నీతో కొన్ని విషయాలు చెప్పాలి. ఇంకెవ్వరితోనూ చెప్పలేను ఇవి.. అని శాంతికి ఎదురుగా కూర్చుంది. మెల్లగా చెప్పడం మొదలుపెట్టింది. పెళ్ళై పదిహేనేళ్ళయింది. బిందుని ప్రేమించా నని తిరిగి తిరిగి, నాలుగేళ్ళపాటు ప్రయత్నించి, ఆమె ఇంట్లో వారిని ఒప్పించి, తనింట్లో వాళ్ళని ఎదిరించి, పెళ్ళిచేసుకున్నాడు రాజు. మహా అయితే రెండేళ్ళు ఏ కష్టం లేకుండా సంతోషంగా ఉన్నారు. ఊరంతా స్నేహితులే ఉన్న రాజుకి, చదువుకున్న, తెలివైన, అందంగా ఉండే బిందు ఒక స్టేటస్ సింబల్ అయింది. పార్టీల్లో బిందుని అంటి పెట్టు కునే ఉండి ఆమెకేమి కావాలో అడిగి మరీ తెచ్చిచ్చేవాడు. జోక్స్‌తో ఆమెని నవ్వించేవాడు. రిలేషన్ అంటే ఇలానే ఉండాలనిపించేది అందరికీ. ఆ మాట వారితో అనేవారు కూడా. నన్ను చూసి నేర్చుకోండి మీరు కూడా అని కవ్వించేవాడు ఫ్రెండ్స్‌ని. ఆడా, మగా తేడా లేకుండా అందరితో చనువుగా ఉండేవాడు. ఎదుటివారూ అంతే. ఎవ్వరితో ఎప్పుడూ లిమిట్స్ దాటలేదు రాజు. బిందు కూడా మురిసిపోయేది.

పెళ్ళయిన రెండేళ్ళకి ప్రెగ్నెంట్ అయిన బిందు ఉద్యోగం నుంచి బ్రేక్ తీసుకుంటానని అంది. డెలివరీ అయ్యాక ఒక ఏడాది ఆగి మళ్ళీ ఉద్యోగం చూసుకుంటానంది. అప్పుడు మొదల్కెంది రాజు స్వరూపం ఒకటొకటిగా తెలియడం.

ఇద్దరి మధ్యా బంధం తెగిపోయినట్లే అనిపించింది. కాళ్ళావేళ్ళా పడ్డాడు. ప్రెగ్నెంట్ అవడంతో భార్యని ఇబ్బంది పెట్టలేక తాను తప్పు చేశానన్నాడు. బతిమాలాడు. బిందు కరిగిపోయింది. ఆర్నెల్లు గడిచింది. బానే ఉన్నాడనుకుంటుండగానే కథ మొదటి కొచ్చింది. మళ్ళీ ట్రాన్స్‌ఫర్. ఇక విడాకులే దారి అనుకున్న సమయంలో కొడుకు భవిష్యత్తుని పాడు చెయ్యొద్దని, అందరితో చెప్పించాడు. ఒత్తిడికి లొంగిపోయింది. ఇప్పటికీ గర్ల్‌ఫ్రెండ్స్ అయితే తగ్గారు కానీ ఛాటింగ్, ఫోటోస్ షేరింగ్, పార్టీలు మామూలే. అన్నింటికీ ఒక చక్కటి కథ నిజమని పించేలా సిద్ధంగా ఉంటుంది. సఖి సెంటర్‌కి వెళ్ళింది. భరోసాకి వెళ్ళింది. కౌన్సిలింగ్‌లో అంతా బానే ఉందని తేల్చేశారు. నువ్వే సమస్య అన్నట్టు మాట్లాడారు. రాజు అసలు రంగు ఎవ్వరికీ తెలియట్లేదు. తను ప్రతిచోటా చెడ్కెపోతోంది. తనదే తప్పని చూపిస్తున్నాడు. ఏ దారీ లేదని, ఈ ఘర్షణ తట్టుకోలేనని, మానసికం గా చచ్చిపోయానని, బతకాలని లేదని ఏడ్చింది. మన దగ్గర మానసిక ఆరోగ్యానికి ఇంకా ప్రాధాన్యత లేకపోవడంతో తనని సరిగ్గా పట్టించుకోవడం లేదని, రాజు మాటల్లో ఏది నిజమో తెలుసుకోలేక పోతున్నారని అర్థమైంది శాంతికి. తనేం చెయ్యాలో కూడా స్థిరంగా నిర్ణయించుకుని బిందుకి చెప్పింది.

ఇటువంటి కుటుంబాలు మన చుట్టూ చాలా ఉన్నాయి. పైకి ఒకలా కనిపించినా లోలోపల బోలు, బలహీనంగా ఉన్న ఈ కుటుంబాల్లో మహిళల స్థానం ఎలా నిలుపుకోడం? ఏది నిజమో ఎలా నమ్మడం??

# ఇరుగు పొరుగు మనుషులు

**(చిన్ననాటి జ్ఞాపకాలు)**



ఆ రోజుల్లో రాలిన బాదంకాయల కోసం పిల్లలు వచ్చేవారు. ఎర్రగా పూసి, గోడ బయటకు తలవాల్చిన మందారాల కోసం యూనిఫాముల్లో ఉన్న ఆడపిల్లలు వచ్చేవారు. దేవుని పటాలకు కాదనేదెవరని నందివర్ధనాల కోసం పక్కింటా మె వచ్చేది. చనువున్న కాలేజీ స్టూడెంట్ కాదనడానికి వీల్లేని పద్ధతిలో రోజాపువ్వును తెంపుకెళ్లేది. రెండు చేతులున్న ప్రతి మహాలక్ష్మి గుప్పెడు గోరింటాకు కోసం హక్కుగా గేటు బాదేది. నాలుగు పుదీనా రెబ్బల కోసం ఎవరైనా రావచ్చు. చారెడు కరివేపాకుకు అడగాల్సిన పనీ లేకపోవచ్చు.

సవరాలు చేసిస్తాం అని మురికిగా ఉన్న ఆ ముగ్గురు ఆడవాళ్లు ఆశగా చూసేవారు. కాసింత సద్దన్నం పెడితే రేకుడబ్బాలో ఉన్న చెక్కదువ్వెనలిచ్చి నక్కలోళ్లు చక్కాపోయేవారు. తీరిగ్గా నడిచే ఒంటెద్దు బండి నుంచి ఉప్పు శేర్ల లెక్కన చేటల్లో ఒంపుకు రావాలి. ముగ్గు పిండి అమ్మే ముసలామెకు మొదటగా మంచినీళ్లు అందించాలి. కట్టెల మోపు అమ్మేవారికి చెమట ఆరేలోపు డబ్బులిస్తేనే పుణ్యం. నెయ్యి అమ్మేవాళ్ల మోసం ఈశ్వరుడు కూడా కనిపెట్టలేడు. తేనె అమ్మేవాళ్లు తియ్యగానే మట్టి నాకిస్తారు.

ప్లాస్టిక్ వస్తువులకు అతుకులు వేస్తామని వచ్చిన మనిషి పచ్చటి బిందెకు ఎర్రటి పాచ్ వేసేవాడు. కుడితి కోసం వచ్చే ఆడమనిషి అంతపెద్ద కుండను చలాగ్గా నడుముకు ఎత్తుకునేది. బావిలో పడ్డ వస్తువులను తీస్తానసేవాడు పలుచగా, రివటగా, అప్పుడే నీటి నుండి తీసిన గవ్వలా మెరుస్తుండేవాడు. సోది చెప్పే అమ్మి రేడియో లేని వెలితిని పోగొడుతూ చాలాసేపు రాగాలు తీసేది. కబళం మీద ఆశ లేని బుడబుక్కలవాడు చిల్లర డబ్బులు తీసుకుని బొంగురుగా ఆశీర్వదించేవాడు. ముస్లింల ఇంటి ముందు కూడా హరిదాసు కమ్మని కీర్తన ఆలపించేవాడు. హిందువుల గడపలు ఫకీరు దువాను ఆహ్వానించేవి. సంవత్సరానికి ఒకసారి పసుప్పచ్చ బట్టల్లో యామాలసామి గుర్రాన ఊరేగి ఇంటింటినీ కటాక్షించేవాడు.

సత్రం వంకాయలు అమ్మే ఆమె తక్కెడలో మోసం ఉండేది కాదు. ప్రతి తెల్లారి చేపల బుట్టలతో వచ్చే బెస్త ఆడవాళ్లకు కపటం తెలిసేది కాదు. రంగురంగుల కోడిపిల్లలు ఆరు తీసుకుంటే రెండే బతికేవి. ఉడుము నుంచి తీసిన తైలం మోకాళ్లకు మంచిదని ఎవరో తచ్చాడేవారు. గాజుల మలారం దించి చేయి పట్టుకున్నాక డజనుకు రెండు కొసరుగా ఇవ్వాలి. చీరల మూట ఆసామి సులభ ఇ.ఎమ్.ఐలు కనిపెట్టేవాడు. చెవిలో గుబిలి తీసేవాడితో మగాళ్లకు బేరం తెగేది కాదు. కక్కు కొడతాం అని వచ్చేవాళ్లు ఎండన కూచుని నున్నబడ్డ పాత్రాల ఒళ్లు హూనం చేసేవారు. సిరిచాపలు అమ్మేవారు కాసింత నడుము వాల్చే తీరిక లేక అదే పనిగా తిరుగుతుండేవారు. పాముబుట్టతో వచ్చినవాడు పైసలిస్తే తప్ప పడగను తట్టేవాడు కాదు. ఎలుగుబంటి స్వయంగా వచ్చి ఇచ్చే తావీదును భయం భయంగా కొనాల్సి వచ్చేది. కోతిని తెచ్చేవాడికి అంతగా మతింపు లేదు.

సోడాబండి వచ్చిందనే సంగతి సోడానే కయ్యిన కూసి దండోరా వేసేది. ఆకురాయి మీద సానపడుతున్న కత్తి చక్కున మెరిసేది. మల్లెల కన్నా ముందే వాటి పరిమళం వీధిలో ఆగి ఆగి ఒంటిని తాకేది. పీచుమిఠాయి గంట ఒన్ టూ త్రీగా మోగేది. చేతికి తీపి గడియారం చుట్టే మనిషి మొత్త చూసుకుని కూలబడ్డాడంటే మరి కదిలేవాడు కాదు. నల్ల ఈతకాయలు రుచా, పెద్ద ఈతకాయలు రుచా అంటే డబ్బును బట్టి ఉంటుంది.

అమ్మ తరపు వాళ్లు వచ్చేవారు. అయ్య తరపు వాళ్లు వచ్చేవారు. అలిగి పోయిన వారు వచ్చేవారు. వచ్చి అలిగిపోయేవారు. తలుపు మూసిపెట్టడం చాలా అమర్యాదగా ఉండేది. మనుషులు వచ్చి పోయే ఇల్లంటే గౌరవం ఇనుమడించేది. ఇప్పుడు కొన్నే ఉన్నాయి. చాలా పోయాయి. కొన్నే గుర్తున్నాయి. చాలా కనుమరుగైపోయాయి.

అపార్ట్‌మెంట్‌లూ, గేటెడ్ కమ్యూనిటీల వల్ల ఇంటిలో ఉండేవాళ్లు మాత్రమే ఇంట్లోకి బయటకూ తిరుగుతున్నాం. పరాయి స్పర్శే ఎరగని, అయినవారు కూడా అడుగుపెట్టని వాకిళ్లలో నివసించుటే గదా నేటి నాగరికత.

# ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకు పంపిద్దాం





- తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్
- పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేద్దాం
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ను గెలిపించుకుందాం
- కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

**కడ్తాల్, మే11(జనం సాక్షి):** విద్యావేత్త బహుజన మేధావి ప్రజా గొంతుక డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శని వారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి చౌదర్ పల్లి వెంకటాపూర్ వెల్జాల్ అంతారం జూలపల్లి,తో పాటు తలకొండపల్లి మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపుని ఎవరు ఆపలేరని,చట్టసభల్లోకి ప్రవీణ్ కుమార్ వెళ్ళడం పక్క అని అన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధితోపాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడే వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని అన్నారు. తను విలాసమంతమైన జీవితాన్ని వదిలికొని ప్రజాసేవే పరమావధిగా భావించి ప్రజల ముందుకు వచ్చాడని,ప్రజలంతా ఆశీర్వదించి ప్రవీణును పార్లమెంటుకు పంపించాలని ప్రజలను వేడుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు కావాలంటే ప్రశ్నించే నాయకుడు కావాలని ప్రజల గొంతుకై పార్లమెంటులో,రాష్ట్రంలో ప్రభుత్వ మెడలోంచి పథకాలు అమలు అయ్యే విధంగా చూసే నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ మాత్రమే అని అన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్,సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,మాజీ సర్పంచులు సర్పంచ్ లలిత జ్యోతయ్య,చంద్రయ్య,కొమ్ము శ్రీనివాస్ యాదవ్,తూర్పు శ్రీను,రామస్వామి,దుడ్డుమల్లేష్,పర్వతాలు,బాల్ జంగయ్య,కిరణ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు సింగల్ విండో డైరెక్టర్ లు వివిధ గ్రామాల వార్డు సభ్యులు,కార్యకర్తలు పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ పార్టీ బిజెపి కావాలా?

# లౌకికవాద పార్టీ కాంగ్రెస్ కావాలా

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**వికారాబాద్ రూరల్ మే 11( జనం సాక్షి) :** లోక్ సభకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో మతతత్వ పార్టీ బిజెపి కావాలా లేదా లౌకిక వాదం సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ కావాలా ప్రజలే ఆలోచించుకోవాలని వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు శనివారం చివరి రోజు ఆలంపల్లి దర్గా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటితో ఎన్నికల ప్రచారం ముగుస్తుండడంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మరియు మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలంపల్లి లోని దర్గా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో మన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం సేట్ మాజీ జెడ్పిటిసి ముత్తార్ షరీఫ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం సిపిఐ నాయకుల ప్రచారం

**శామీర్ పేట (జనం సాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓట్లు వేయాలని మూడు చింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి రాములు గౌడ్ ప్రచారం నిర్వ హించారు. శనివారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ సునీతమహేందర్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాడు. సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి మండలానికి సుపరిచితురాలని తెలిపారు. ఆమె గతంలో జెడ్పి చైర్మన్గా ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాంతం అభి వృద్ధికి కృషి చేస్తారని ఓటర్లకు తెలియ జేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తాండ్ర యాదగిరి బిజెపిలో చేరిక

**కాప్రా:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియాన గాంధీ నగర్‌కు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాండ్ర యాదగిరి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలు, పనిచేసే విధానం నచ్చి శనివారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి యాదగిరికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చంద్రమౌళి, డివిజన్ అధ్యక్షులు డి నాదం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పాలన సాధ్యం



- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మూడేళ్ల వెంకట్ రెడ్డి
- నంది వనపర్తిలో భారీ బైక్ ర్యాలీ

**యాచారం, మే 11( జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని, కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మూడేళ్ల వెంకట్ రెడ్డి లు అన్నారు . పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో నర్రే శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని, కార్యక్రమాలను, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి బ్యాలెట్ నమూనా ద్వారా ఓటర్లకు వివరించారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. వరుస ఎన్నికల కోడ్ రావడంతో సంక్షేమ పథకాలకు కొంత జాప్యం చోటుచేసుకున్న మాట వాస్తవమేనని, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి హామీ ఇస్తే వాటిని అమలు చేసే వరకు వదిలి పెట్టేది లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో తట్టి అన్నారం, పరిసర ప్రాంత కాలనీ ప్రజలకు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భాష, సాజిద్, షహీద్, ముచర్ల యాదగిరి, శివలింగ చారీ, కొండాపురం జంగయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, మధు, శేఖర్ యాదవ్,కొంగరి లింగం( చంటి) , యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రసిడెంట్ సాయి కిరణ్,లడ్డు, బన్నీ, శ్రీశైలం ,రాజు, నర్సింహా నాయక్, హరి నాయక్, తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ నిధులను దుర్వినియోగం చేస్తుండ్రు

- మూడు నెలలకు 30 లక్షలు ఎటు పోతున్నాయి?
- కొందరి కౌన్సిలర్లపై సవతి ప్రేమ చూపిస్తున్న వైనం.
- మున్సిపల్ చైర్మన్ తీరు నచ్చక బిఆర్ఎస్‌ను వీడిన కౌన్సిలర్లు
- మున్సిపల్ నిధులతో స్వంత వాహనాలకు పెట్రోలు



**శంషాబాద్, మే 11 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ నిధులను మున్సిపల్ చైర్మెన్ దుర్వినియోగం చేస్తున్నారు. మూడు రోజుల క్రితం ఆరుగురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్‌లో చేరారు. స్వలాభం కోసం పార్టీ మారారు అంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడిన తీరును కౌన్సిలర్లు ఖండించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ నిధులను చైర్మెన్ సుష్మా రెడ్డి తను ఇష్టానుసారంగా వాడుకుంటున్నారని మున్సిపల్ నిధులను దుర్వినియోగపరుస్తున్నారని ఆరోపించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మెయింటెనెన్స్ పేరుతో 30 లక్షల రూపాయలు ఎటు పోతున్నాయి. మున్సిపల్ చైర్మన్, చైర్మెన్ భర్త, వైస్ చైర్మెన్, కార్లకు మున్సిపల్ నిధులతో డీజిల్ పోయించుకుంటున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ నిధులతో ప్రజల మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి తప్ప సొంతంగా ఎలా వాడుకుంటారని బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ప్రశ్నించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు నలుగురు కో ఆప్షన్ సభ్యులు ఉండగా 25 మందిని గ్రూపులుగా విభజించి తమకు కావాల్సిన వారికి భారీ మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారు, నచ్చని వారికి నిధులు కేటాయించకపోగా పనులు నత్త నడకలో నడిపిస్తున్నారని ఆరోపించారు. ఫార్వర్డ్ బ్లాక్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిచి బిఆర్ఎస్ పార్టీలో చేరి గ్రూప్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఇండిపెండెంట్ గెలిచిన వారు చెప్పినట్టు మున్సిపల్ చైర్మెన్ నడుచుకుంటున్నారని తమపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు, వారి తీరుకు నిరసనగా పార్టీని వదిలి పోవలసి వచ్చింది అన్నారు. స్రవంతి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మధురానగర్ అభివృద్ధి దే ద్వేయంగా పార్టీ మారాము తప్ప స్వలాభం కోసం పార్టీ మారే వ్యక్తులను కాదన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులతో తమ వార్డుని అభివృద్ధి పరుచుకున్నామన్నారు. ఇంకా అభివృద్ధి చేయవలసిన పనులు చాలా ఉన్నాయి వాటికోసం కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి తమ సమస్యలను వారికి తెలిపారు. ప్రభుత్వంలోకి మీలాంటి యువకులు వస్తే బాగుంటుంది అభివృద్ధి చేసే బాధ్యత మాది అనడంతో పార్టీలో చేరామన్నారు. తమకంటే ముందు వార్డ్ మెంబర్ గా ఉన్న చేవెళ్ల కవిత ప్రసాద్ మధురానగర్ లో సర్వేనెంబర్ 205,207, నుండి 13 వరకు లేఔట్ లో 900 గజాల్లో ఉన్న పార్క్ స్థలంలో 300 గజాలను ఆక్రమించి డాక్యుమెంట్ సృష్టించారని కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. ఈ పార్కు స్థలానికి మున్సిపల్ చైర్మెన్ తో సహా పలువురు సహకరించారన్నారు. పార్క్ స్థలంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు మున్సిపల్ చైర్మన్ లకు ఫిర్యాదు చేస్తామన్నారు. అమృత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ వార్డులో నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదన్నారు. తాను సొంత నిధులతోనే అభివృద్ధి చేస్తున్నాను తప్ప మున్సిపల్ నిధులు తమకు కేటాయించలేదని ఆరోపించారు. ఇప్పటివరకు తమ వాడుకు కోటి లోపే నిధులు కేటాయించారు. చైర్మన్, వైస్ చైర్మన్ వార్డులలో 8 నుండి 10 కోట్ల రూపాయలు కేటాయించారు. నచ్చిన వారికి ఒక తీరు నచ్చని వరకు ఇంకో తీరు చూస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ నిధులు గోల్మాల్ పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాక్కరి శ్రీకాంత్ యాదవ్, బద్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు తాజ్ బాబా, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
12 మే 2024
తెలంగాణ

## ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి

### తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, మే 11 (జనంసాక్షి) :**
ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి.ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**ఖమ్మం బ్యూరో, మే11(జనంసాక్షి)**
జిల్లాలో జరిగే లోకసభ సాధారణ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రిటర్నింగ్ అధికారి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో 5 అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. 3వ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ బృందాలను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న 86 లోకేషన్లలో ఉన్న 209 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు 157 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని ఆయన అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏఆర్ఓలు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**1201 పోలింగ్ కేంద్రాలో వెబ్ కాస్టింగ్**

**క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో ఈ నెల 13న పోలింగ్ నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్ల తో సిద్ధంగా ఉన్నా మని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంక ట్రావు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో జిల్లా అంతటా పక డ్బందీ చర్యలు చేపట్టామని, ఈనెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంట్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ కేంద్రం పరిధిలోనికి వచ్చిన వాళ్లకి టోకెన్లు ఇచ్చి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలను పంపించామని, నేడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఆయా పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందితోపాటు ఈవీఎంలు చేరుకుంటాయని తెలిపారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల 229 ఉన్నాయని, 112 రూట్లలో 123 సెక్టార్ అధికారులను నియమించామని తెలిపారు. అభ్యర్థులు శనివారం సాయంత్రం 6 గంటల నుండి తమ ప్రచారాలు ముగించాయని తెలిపారు. ప్రచారాలు ముగిసిన సమయం నుండి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జిల్లాలో మద్యంపై నియంత్రణ ఉంటుందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. యువ ఓటర్లు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ స్టేషన్ల వద్ద నీడ, తాగు నీటి సదుపాయాలు కల్పించామని తెలిపారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించామని, వారిని తీసుకురావడానికి తీసుకు వెళ్ళడానికి సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో పోలింగ్ తదుపరి నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాంలకు కౌంటింగ్ నిమిత్తం పోలీస్ బందోబస్తు నడుమ తరలించనున్నట్లు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్గొండటౌన్, మే 11(జనంసాక్షి):**
13న పార్ల మెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసు కోవడమైనది అని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శాంతి యుత వాత వారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా ఎస్పి పర్యవేక్షణలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డిస్పీలు, 37 మంది సీఐలు, 84 మంది యస్.ఐలతో కలిపి మొత్తం 3000 మంది సిబ్బంది, 7 కంపెనీల కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటితో పాటు 5 ప్లాటున్ల టీఎస్ఎస్పి సిబ్బంది, పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 313 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా ఇక్కడ కేంద్ర పార మిలటరీ బలగాల ద్వారా పటిష్ఠ భద్రత, ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించు కునేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతా వరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించు కావాలని అన్నారు. శాంతి భద్రతల కి విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సాయంత్రం 5 గం టల నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగ రాదని అన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు, మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## జిల్లాలో పోలింగ్ ఉ : 7:00 గంటల - సా: 4:00 వరకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా

**కొత్తగూడెం మే 11 (జనంసాక్షి) :**
జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 11-05-2024 సాయంత్రం 4:00 గంటల వరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట నియోజకవర్గాల్లో 169సమస్య త్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ప్రకటనలో తెలిపారు.

## హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ..



**కల్లూరు మే 11 (జనం సాక్షి):**
మాయ మాటలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో ఘోరంగా విఫలమైందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. ఖమ్మం బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో జరిగిన రోడ్ షో కార్నర్ మీటింగ్లో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పలువురు మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. రోడ్ షో సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు నాయకులు కార్యకర్తలు డప్పుల దరువు, డీజేలు, మహిళలు కోలాటం ఆడుతూ, యువత కేరింతలు కొడుతూ, నినాదాలిస్తూ అతిథులకు అపూర్వ స్వాగతం పలికారుఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు .ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది అని ఆరోపించారు. కరెంట్, సాగు, తాగునీళ్లు ఇవ్వలేని ఆ పార్టీ నాయకులకు ఓట్లడిగే నైతిక హక్కు లేదు అన్నారు. తెలంగాణకు రావలసిన పథకాలు, నిధుల గురించి పోరాడినది, పోరాడేది బీఆర్ఎస్ ఎంపీలమే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నామ నాగేశ్వరరావుతో పాటు బీఆర్ఎస్ నుంచి 12మంది ఎంపీ గెలవడం తథ్యం తధ్యం అంటూ జోష్యం చెప్పారు. 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నామా నాగేశ్వరరావుకు బ్యాలెట్ లో ఒకటో నెంబర్ లో కారు గుర్తుకు మనమందరం ఐక్యంగా ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, నాయకులు డాక్టర్లక్కినేని రఘు, కాటమనేని వెంకటేశ్వరరావు పెడకంటి రామకృష్ణ, బొల్లం వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణ్ రావు, మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, కళ్యాణపు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు




**ఖమ్మం జిల్లా బ్యూరో, మే11(జనంసాక్షి):**
లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, ఎన్నికల ఏర్పాట్లు, సైలెన్స్ పీరియడ్ పై మీడియా, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయవచ్చని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 7 లక్షల 87 వేల 160 మంది పురుషులు, 8 లక్షల 43 వేల 749 మంది స్త్రీలు, 130 మంది ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. 30,389 మంది దివ్యాంగులు, 10,318 మంది సీనియర్ సిటీజేన్స్ ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 27 ఎఫ్ఎస్టీ, 21 ఎస్ఎస్టీ, 31 ఎంసిసి బృందాలు, 203 మంది సెక్టార్ అధికారులు, 6 రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటుచేసినట్లు, వీటికి అదనంగా 5 ఎఫ్ఎస్టీ టీములు శుక్రవారం నుండి నిఘాకు వుంచినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ విధుల పట్ల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, 7-ఏ ద్వారా పోలింగ్ కేంద్రం బయట అభ్యర్థుల లిస్ట్, 12 రకాల గుర్తింపు కార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రంలో చేయదగినవి, చేయకూడని వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ ల పంపిణీ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఇట్టి స్లిప్ లో వారి పోలింగ్ కేంద్రం పేరు, సంఖ్య, వారి ఓటరు వరుస సంఖ్య, ఓటరు గైడ్ ఉంటాయని, అవి ఓటరుకు సహాయకారిగా ఉంటాయని, జిల్లాలో ఇప్పటి వరకు 98 శాతం స్లిప్పులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారని, పంపిణీ కాక మిగిలిన వాటిని ఎ.ఎస్.డి. జాబితా తయారుచేసి, సంబంధిత పోలింగ్ కేంద్రాలకు అందజేయడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లో భాగంగా హెూమ్ ఓటింగ్ సంబంధించి మందికి గాను 2728 మంది ఓటు వేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 86 లక్షల, 26 వేల రూపాయల విలువ గల బహుమతులు, రూ. 3 కోట్ల 47 లక్షల 31 వేల నగదు, రూ. ఒక కోటి 6 లక్షల 40వేల విలువ గల లిక్కర్, రూ. 24 లక్షల 39 వేల విలువ గల గంజాయి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీ విజిల్, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని, పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తామని ఆయన అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ గా పరిగణించి ప్రచార కార్యక్రమాలపై, లౌడ్ స్పీకర్లపై నిషేధం ఉంటుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అభ్యర్థికి ఒక వాహనం అనుమతితో పాటు నలుగురు వ్యక్తులకు అనుమతి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు అయినా నిషేధమని, అలాగే ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్ నిషేధించినట్లు, తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు డ్రైడేగా ప్రకటించడం జరిగిందని, 11 వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుండి 13 వ తేదీ పోలింగ్ పూర్తయ్యేంత వరకు వైన్స్ షాప్స్, బార్లు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. 12 వ తేదీన పోలింగ్ పార్టీలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి అన్ని రకాల మెటీరియల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున సాయంత్రం 6.00 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన వారికి చివరి నుండి స్లిప్పులు ఇచ్చి పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడానికి స్వీప్ ప్రచార కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, వేసవి ఎండల దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీటి సదుపాయం, టాయిలెట్స్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తదితర వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఓటు వేయడం అందరి బాధ్యత అని, పారదర్శకమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని, ఓటింగ్ శాతం పెరగడంలో సహకరించాలని మీడియా ముఖంగా విజప్తి చేస్తున్నట్లు ఆయన అన్నారుఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం పోలింగ్ ముగిసే వరకు వైన్స్, బార్ లు మూసివేయుటకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. బల్క్ ఎస్ఎంఎస్ లు దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెట్టామన్నారు. జిల్లాకు సంబంధించి 1459 పోలింగ్ కేంద్రాలకు గాను 209 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 86 లోకేషన్లలో ఉన్నట్లు, ఈ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్డ్ రిజర్వు ఫోర్సు నియమించామన్నారు. కొత్త వారు, బయట వారు జిల్లాలో ఉంటే పంపిస్తామని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు సెలెన్స్ పీరియడ్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ సందర్భంగా గోదాములు, ఫంక్షన్ హాల్సు, రిసార్ట్స్, ఫామ్ హౌజ్ లు తదితర చోట్ల నిఘా టీములు రైడ్స్ జరుపుతాయని, ప్రయివేటు పార్టీలకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతి లేదని ఆయన తెలిపారు. 2391 మంది పోలీసులు, 6 కంపెనీల సిఐపీఎఫ్ బలగాలు బందోబస్తు విధుల్లో ఉంటాయన్నారు. 20 ప్రత్యేక టీములని శాంతిభద్రతల, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తక్షణ చర్యలకు ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామని, అందరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ అన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత పోలైన ఈవీఎంలను 14న ఉదయం ఒంటి గంట వరకు నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో అనిశెట్టి దుప్పలపల్లిలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాం స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు పార్లమెంటు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఆర్డీఓలను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించి నిర్వహించిన ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. నల్గొండ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన ఈవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమును తనిఖీ చేశారు. సూర్యాపేట జిల్లాకు సంబంధించిన పోలైన ఈవీఎంలను అనిశెట్టి దుప్పలపల్లి తీసుకొస్తున్నందున వాటిని భద్రపరిచేందుకు చేసిన ఏర్పాట్లను, స్ట్రాంగ్ రూమ్ లోని ర్యాక్ లను, సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ఆర్డీవోలు, పార్లమెంటు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సూర్యాపేట జిల్లాకు సంబంధించిన ఈవీఎంల భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈవీఎంలను తరలించే అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 14న ఉదయం ఒంటి గంటకు పోలైన ఈవీఎంలను గోదాంలోని స్ట్రాంగ్ రూముకు తీసుకొచ్చే విషయాన్ని పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులకు తెలియజేసి వారు సైతం ఆ సమయానికి స్ట్రాంగ్ రూమ్ కి వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ, ఏఆర్వో వేణుమాధవ్, హుజూర్ నగర్ ఆర్డిఓ, ఏఆర్ఓ శ్రీనివాస్, కోదాడ ఆర్డిఓ, ఎఆర్ఓ సూర్యనారాయణ, నల్గొండ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, నల్గొండ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న తదితరులు ఉన్నారు.

## పోరాటాలు, ఉద్యమాలతోనే సామాజిక న్యాయం

### ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్, డాక్టర్ అయేషా సుల్తానా




**ఖమ్మం అర్బన్, మే 11 (జనంసాక్షి) :**
ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందటమే కాకుండా పలు పోరాటాలు ఉద్యమాల ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించగలరని , తద్వారా తమ సాధికారత నూ ని లుపుకోగలరని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ , సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ ప్రభంజన యాదవ్ , జాతీయ మానవ హక్కులు , న్యాయ కమిషన్ సభ్యు రాలు, జమాతే ఇస్లామీ హింద్ మెంబర్ డాక్టర్ అయేషా సుల్తానా అన్నారు . శనివారం ఖమ్మంలోని హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన " సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర " అంశంపై సదస్సు లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ ఆర్యుల రాకతోనే భారత ఉపఖండంలోని మహిళల విలువలు తగ్గి అసమానతలకు గురయరని తెలిపారు. ఇందులో ఆర్య బ్రాహ్మణుల పాత్ర కీలక మన్నారు. ఆర్యల కన్నా ముందు భారత ఉపఖండంలో మాతృ స్వామిక వ్యవస్థ ఉందని , ఆనాడు మహిళా సాధికారత ఉచ్చ దశ ఉండేదని తెలి పారు. నేటి అసమానతలు చేదించి, మహిళలు తిరిగి తమ సాధికారత నిలుపు కోవాలంటే, సామాజిక న్యాయం సాధించాలంటే పోరాటాలు, ఉద్యమాలు చేయాలని , అందుకు తమ ఇంటినుంచి మొదటి అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినిగించు కోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కల్పనలో ఓటు హక్కు కూడా ఒక ముఖ్యమైన భాగం అన్నారు. విద్య ఉపాధి హార్దిక సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే , సామాజిక న్యాయం తో పాటు మహిళా సాధికారత సాధ్యమన్నారు. దేశ సమైక్యత , సమగ్రత , మన రాజ్యాంగం , లౌకికత కాపాడే ప్రగతిశీల , ప్రజాస్వామ్య శక్తులకు , వాదులకు ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె వి.కృష్ణారావు , రిటైర్ సీఐ నాగయ్య లు ప్రసంగించగా సమితి అధ్యక్షురాలు భు ఖ్య ఉపేంద్ర బా యి , సమితి నాయకులు జ్యోతి కృష్ణవేణి అల్లూరి నాగలక్ష్మి త్రివేణి ఉష పావని శృతి దినకుమారి ధనలక్ష్మి కల్పన స్వరూప రాణి లలిత ఝాన్సీ రాణి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , నాయకులు జగదీష్ , విజయ్ కుమార్ ,రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్ , అనిల్ నాయక్ , పాషా ,సురేష్ శ్రీను ,రమేష్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విపణి

## ఇ-ఫైలింగ్‌లో నూతన సదుపాయం

### ఇక నోటీసులు తెలుసుకోవడం సులువు

ఆదాయ పన్ను విభాగం నుంచి పన్ను చెల్లింపుదారులకు అప్పుడప్పుడూ నోటీసులు అందుతుంటాయి. ఐటీ పత్రాల్లో సమస్య ఉందనో, బకాయిలు చెల్లించాలనో నోటీసులు అందుతుంటాయి.కొన్నిసార్లు ఇలాంటి నోటీసులకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఐటీ శాఖ నుంచి సమాచారం కూడా అందుతుంటుంది. తాజాగా ఈ నోటీసులకు సంబంధించి ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఆదాయపు పన్ను శాఖ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఆ శాఖ పంపే నోటీసులు, లెటర్లు, ఇంటిమేషన్లు అన్నింటినీ ఒకచోట చూసుకునేలా.. ఇ-ప్రొసీడింగ్స్ అనే ట్యాబ్‌ను తీసుకొచ్చింది. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో రిజిస్టరయిన యూజర్లు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు గానీ, అసెసింగ్ ఆఫీసర్లు గానీ పంపించిన నోటీసులు, సమాచారం ఇందులో కనిపిస్తుంది. సాధారణంగా ఐటీ రిటర్నుల్లో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుర్తిస్తే సెక్షన్ 139 (9) సెక్షన్ కింద నోటీసు జారీ చేస్తారు. క్రితం ఏడాది పన్ను చెల్లింపు డిమాండ్‌లు ఏమైనా బకాయి ఉంటే సెక్షన్ 245 కింద నోటీసులు ఇస్తారు. వీటితో పాటు సెక్షన్ 143(1), సెక్షన్ 154 కింద ఏవైనా నోటీసులు అందినా ఇ-ప్రొసీడింగ్స్ ట్యాబ్‌లో కనిపిస్తాయి.ఈ నోటీసులను చూడాలంటే తొలుత ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. డ్యాష్‌బోర్డులో పెండింగ్ సెక్షన్‌లోకి వెళ్లి అందులో ఇ-ప్రొసీడింగ్స్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఒకవేళ ఎలాంటి ఇ- ప్రొసీడింగ్స్ లేకపోతే పేజీ ఖాళీగా దర్శనమిస్తుంది. ఒకవేళ ఏమైనా ఉంటే పెండింగ్ ఉంటే లిస్ట్‌లో కనిపిస్తుంది. అందులో మీరు దేనికి రెస్పాండ్ కావాలో దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ సేవలను వినియోగించుకోవాలంటే యాక్టివ్ పాన్‌తో పాటు, ఇ-ఫైలింగ్ పోర్టల్ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ తప్పనిసరి.




# భారతీయులకు తలుపులు బార్లా



## వీసా రూల్స్ మార్చిన థాయిలాండ్

ఇటీవల థాయిలాండ్ ప్రభుత్వం భారతీయ పర్యాటకులకు గుడ్ న్యూస్ అందించింది. 2024, నవంబర్ 11 వరకు వీసా లేకుండా థాయిలాండ్‌కు వెళ్లే వీలు కల్పించింది. ఈ నిర్ణయంతో తమ దేశానికి ఎక్కువమంది ఇండియన్ టూరిస్ట్ లు వస్తారని, దేశం ఆర్థికంగా బలపడుతుందని థాయిలాండ్ ప్రభుత్వం ఆశిస్తూ ఉంది.వీసా లేకుండా థాయిలాండ్ వెళ్లడం వల్ల భారతీయ పర్యాటకులు ఆ దేశ అందాలను మరింత స్వేచ్ఛగా ఆస్వాదించవచ్చు. సందడిగా ఉండే వీధులు, మార్కెట్లతో బ్యాంకాక్ బాగా పాపులర్ అయింది కాబట్టి అదొక ప్లేస్ కి వెళ్లాలని చాలామంది అనుకుంటారు కానీ థాయిలాండ్ లో అన్వేషించడానికి అనేక అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిలో టాప్ ఫైవ్ ప్లేస్ ల గురించి తెలుసుకుందాం. అయుథ్య: చరిత్ర అంటే ఇష్టం ఉన్నవారికి ఇది ఒక అద్భుతమైన ప్రదేశం. థాయిలాండ్ గత చరిత్రను చెప్పే పురాతన శిథిలాలు, దేవాలయాలు, విగ్రహాలు ఇక్కడ ఎన్నో ఉన్నాయి. ఈ పురాతన ప్రదేశాల చుట్టూ తిరుగుతుంటే టైం ట్రావెల్ చేస్తున్న విధంగా అనుభూతి కలుగుతుంది. చియాంగ్ మాయ్ థాయిలాండ్ ఉత్తర ప్రాంతానికి గుండెకాయగా చియాంగ్ మాయ్ నిలుస్తుంది. ఇక్కడ చూపు తిప్పుకోనివ్వని పురాతన దేవాలయాలు ఉన్నాయి.రకరకాల టేస్టీ ఫుడ్స్ కూడా దొరుకుతాయి. నగరం చుట్టూ తిరగడం, ఖావో సోయి వంటి స్థానిక వంటకాలను రుచి చూడటం లేదా ప్రకృతి పర్యటనలకు వెళ్లడం వంటివి ఇక్కడ చేయవచ్చు. అందమైన దృశ్యాలు, దేవాలయాలతో ఉన్న డోయి ఇన్థానోన్ జాతీయ ఉద్యానవనం కూడా ఇక్కడ ఉంది. పెచాబురి సాహసం కోసం చూస్తున్నట్లయితే, పెచాబురి సరైన ప్రదేశం.కోతులు కాపలా కాసే గుహలోని దేవాలయాన్ని సందర్శించవచ్చు. ఈ ప్రాంతంలో ట్రయల్స్, క్యాంపింగ్ స్పాట్లతో జాతీయ ఉద్యానవనం కూడా ఉంది. కోహ్ సామెట్ బ్యాంకాక్ సమీపంలో ఉన్న కోహ్ సామెట్ కూడా చూడదగ్గ ప్రదేశం ఇక్కడి తెల్లటి ఇసుక తీరాలు, స్పష్టమైన నీటితో కూడిన ప్రశాంతమైన ద్వీపం. ఈ ద్వీపం ఈత, సన్‌బాత్ లేదా విశ్రాంతి తీసుకోవడానికి సరైనది.సాయంత్రం వచ్చినప్పుడు, మీరు సీఫుడ్ ఆస్వా దించవచ్చు లేదా బీచ్ బార్‌లలో సరదాగా గడపవచ్చు. కంచనబురి బ్యాంకాక్ సమీపంలో ఉన్న ఈ గ్రామం రెండవ ప్రపంచ యుద్ధ చరిత్రకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ పాపులర్ డెత్ రైల్వే, బ్రిడ్జ్‌ను చూడవచ్చు. యుద్ధ ఖైదీలుగా ఉన్న సైనికులకు అంకితమైన మ్యూజియంను సందర్శించవచ్చు. ఈ ప్రాంతంలో అందమైన ఉద్యానవనాలు, జలపాతాలు, గుహలు కూడా ఉన్నాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.25 | ₹ 5.27 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹67,250 | ₹73,360 |
| చెన్నై | ₹67,500 | ₹73,640 |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹90,500

## ఇక ఐఫోన్‌లో చాట్‌జీపీటీ?

### ఓపెన్‌ఏఐతో సంస్థ జట్టు..!

**జనంసాక్షి:**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి.అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్స్‌లో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ యాపిల్ కూడా కొత్తగా తీసుకురానున్న ఐఓఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జీపీటీ సంస్థ ఓపెన్‌ఏఐ తో ఒప్పందం కుదుర్చుకోనుంది.ఈ ఏడాది చివరికి యాపిల్ ఆవిష్కరించనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8 8), శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. యాపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఓఎస్ 18 తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని పేర్కొంది.గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమిని కి లైసెన్స్ ఇవ్వాలని ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది. అయితే చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందానికి దారితీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్లను ప్రవే శపెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరారయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉండగా.. యాపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జీపీటీని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో యాపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించనున్నట్లు తెలిపారు.



## ఛార్జింగ్‌కు యాపిల్ టిప్స్

ఐఫోన్ వాడుతున్నారా? మీ మొబైల్‌లో ఛార్జింగ్ త్వరగా అయిపోతుందని ఎప్పుడైనా అనిపించిందా? అయితే మీ కోసమే యాపిల్ కంపెనీ కొన్ని టిప్స్ అందించింది.బ్యాటరీ ఛార్జింగ్ ఎక్కువసేపు ఉండేందుకు యాపిల్ చేసే మొదటి సూచన ఐఓఎస్ అప్‌డేట్. కొత్త ఐఓఎస్ వెర్షన్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం చాలా ముఖ్యం అని కంపెనీ చెబుతోంది. ఈ అప్‌డేట్‌లు కొత్త ఫీచర్‌లను అందించడమే కాకుండా బ్యాటరీ లైఫ్‌ను, డివైజ్ సామర్థ్యాన్ని పెంచుతుందని పేర్కొంది. ఇకపై ఎప్పుడు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వచ్చినా వెంటనే చేయండి.ఐఫోన్‌లు ఓ మోస్తరు ఉష్ణోగ్రత (16- 22శీఅ) లోనే మెరుగ్గా పనిచేస్తాయని కంపెనీ చెబుతోంది. ఒకవేళ మీ డివైజ్‌కు 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడి తగిలితే బ్యాటరీ సామర్థ్యం దెబ్బతిని బ్యాటరీ లైఫ్ తగ్గిపోతుందట. అంతే కాదు మరీ చల్లని వాతావరణంలో ఐఫోన్‌ను ఉంచినా బ్యాటరీ లైఫ్ తగ్గుతుందని యాపిల్ చెబుతోంది. అందుకే ఐఫోన్‌ను ఎప్పుడూ సాధారణ ఉష్ణోగ్రతల వద్ద ఉంచితే బ్యాటరీ లైఫ్‌ను కాపాడుకోవచ్చన్నమాట.మొబైల్ భద్రత కోసం దాదాపుగా అందరూ కేస్‌లు వినియోగిస్తుంటారు.




అయితే కేసుతో పాటు ఛార్జింగ్ చేయడం మంచిది కాదని కంపెనీ తెలిపింది. ఛార్జ్ చేసే సమయంలో మొబైల్ వేడెక్కుతుంది. ఆ సమయంలో కేసులు వేడిని బయటకు పోనీయకుండా చేస్తాయి. దీనివల్ల బ్యాటరీ దెబ్బతింటుంది. అందుకనే ఫోన్ ఛార్జ్ సమయంలో పౌచ్ లేదా కేస్‌ల నుంచి బయటకుతీసి ఛార్జింగ్ చేయటం మంచిదని కంపెనీ చెబుతోంది.ఐఫోన్‌ను కొన్ని రోజులు పక్కన పెట్టాలని అనుకున్న సందర్భంలో ఫుల్ ఛార్జి చేసో లేదా పూర్తిగా ఛార్జింగ్ లేకుండానో వాడేస్తుంటారు. అలా చేయడం వల్ల ఫోన్ పనితీరుతో పాటు, బ్యాటరీ లైఫ్‌పై ప్రభావం చూపుతాయట. అందుకే ఫోన్‌ను కొన్ని రోజులు ఉపయోగించకుండా ఉంచాలనుకుంటే.. 50 శాతం ఛార్జింగ్‌తో స్టోర్ చేయడం ఉత్తమం అని యాపిల్ తెలిపింది. ఒక వేళ మీరు ఆరు నెలల కంటే ఎక్కువ రోజులు డివైజ్‌ను ఉపయోగించకూడదు అనుకుంటే ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఛార్జింగ్ చేయాలని పేర్కొంది.

# తలరాతలు మార్చేద్దాం

### దేశ యువత ఓటును సమర్థవంతగా వినియోగించుకోవాలి



**హైదరాబాద్(జనంసాక్షి):**
ఏ దేశ భవిష్యత్తు అయినా ఆ దేశ యువత చేతిలోనే ఉంటుంది. తెలంగాణలో ఇప్పుడు యూత్ ఓటర్లదే కీలక భూమిక. పార్లమెంట్ ఓటర్లలో సగానికి సగం శాతం యువ ఓటర్లే ఉండటం విశేషం.జిల్లాల వారీగా చూస్తే అత్యధిక యువ ఓటర్లు పెద్దపల్లి, పాలమూరు జిల్లాల్లో ఉంటే.. అత్యల్పంగా సికింద్రాబాద్, వరంగల్‌లో ఉన్నారు. 30 నుంచి 39 మధ్య వయస్సు ఓటర్లే అత్యధికంగా ఉన్నారు.కొన్ని గంటల్లో దేశ వ్యాప్తంగా నాల్గో విడత.. తెలుగు రాష్ట్రాల్లో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. తెలంగాణలో కేవలం లోక్‌సభకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఎన్ని కలనగానే పార్టీలు, వాటి అభ్యర్థులు, వారి గెలుపు అవ కాశాలు లాంటి అంశాలే సహజంగా చర్చకు వస్తుం టాయి. అత్యంత కీలకమైన ఓటర్ల గురించి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపరు. మరీ ముఖ్యంగా యువ ఓటర్ల గురించి అటు పార్టీలతో పాటు ఇటు ప్రజలు కూడా పెద్దగా దృష్టి పెట్టరు. ఎంతసేపు పురుషులెంత మంది? మహిళా ఓటర్లు ఎంత మంది? అనే ఆలో చిస్తుంటారు. ఈ పార్లమెంట్ ఎన్నికలో యువ ఓటర్లదే కీలక భాగస్వామ్యం కానున్నది. వారు తలుచుకుంటే నేతల తలరాతలే తారుమారవుతాయి. తెలంగాణ రా ష్ట్రం వరకే చూసుకుంటే.. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 3 కోట్ల 32 లక్షల 32 వేల 318 మంది ఓట ర్లున్నారు. వీరిలో 18 నుంచి 39 ఏండ్ల మధ్యనున్న ఓటర్లు సుమారు కోటి 67 లక్షల పై చిలుకున్నారు. అంటే మొత్తం ఓటర్లలో సగానికన్నా కాస్త ఎక్కువే నన్నమాట. మొత్తం యువ ఓటర్లలో కూడా 18-19 ఏండ్ల మధ్య ఉన్న వారు 9.23 లక్షలున్నారు. 20-29 ఏండ్ల మధ్య వారు 67.10 లక్షల మంది ఉన్నారు. 30 -39 ఏండ్ల మధ్య వారు 91.22 లక్షలుండగా.. 40-49 ఏండ్ల మధ్యన్న వారు 69.85 లక్షల మంది ఉన్నారు. ఇక, 50-59 ఏండ్ల మధ్య వారు 47.45 ల క్షల మంది ఉండగా.. 60-69 మధ్య వయస్కులు 28.58 లక్షల మంది ఉన్నారు. 70-79 ఏండ్ల మధ్య నున్న ఓటర్లు 14.36లక్షల మంది ఉండగా.. 80 ఏం డ్లు పైబడిన వారు 4.47 లక్షల మంది దాకా ఉన్నట్టు గణాంకాలు తెలియచేస్తున్నాయి.ఈ గణాంకాలు తెలియటంతో ఇప్పుడు అన్ని పార్టీలూ యువతను బుట్టలో వేసుకునే పనిలో పడ్డాయి. అంతేగాక అభ్యర్థులుగా కూడా అధిక భాగం యువకులనే బరిలోకి దింపాయి. తెలంగాణ లోని పెద్దపల్లి, పాలమూరు నియోజకవర్గాల్లో అత్య ధికంగా యువ ఓటర్లుండగా.. సికింద్రాబాద్, వరం గల్‌లో అత్యల్పంగా యువ ఓటర్లున్నారు. అందుకే అన్ని పార్టీల ఎంపీ అభ్యర్థుల్లో అతి పిన్న వయస్కుడైన గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజ కవర్గంలో పోటీకి దింపింది. యువ అభ్యర్థులతో పాటు రాజకీయంగా సుదీర్ఘ అనుభవమున్న వారు సైతం ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్నారు. వారిలో కాంగ్రెస్ తరుపున 73 ఏండ్ల మల్లురవి, 70 ఏండ్ల జీవన్‌రెడ్డి పోటీ చేస్తుండగా.. బీఆర్‌ఎస్ తరుపున 70 ఏండ్ల పద్మారావు, బాజిరెడ్డి గోవర్ధన్‌లతో పాటు 69 ఏండ్ల కాసాని జ్ఞానేశ్వర్ పోటీ చేస్తున్నారు అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గం మల్కాజ్‌గిరి.. ఈ నియో జక వర్గంలో యువ ఓటర్లు కూడా గణనీయంగా ఉన్నా రు. నిరు ద్యోగ సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో మరి యువ ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది.



# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## చెన్నై మీదుగా తలుక్కుమన్న అంతరిక్ష కేంద్రం

### సంబ్రమాశ్చర్యాలతో తిలకించిన నగరవాసులు

చెన్నై(జనంసాక్షి):కొన్ని వందల కిలోమీటర్ల ఎత్తులో తిరిగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం శుక్రవారం రాత్రి చెన్నై వాసులను కనువిందు చేసింది.నిశీధిలో మిలమిలా మెరుస్తూ కన్పించడంతో ప్రజలు ఆశ్చర్యపడ్డారు. కొందరు ఆ అరుదైన దృశ్యాలను కెమెరాలో బంధించి నెట్టింట పంచుకున్నారు. ప్రస్తుతం ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.మే 8 నుంచి 23వ తేదీ మధ్యలో భారత్‌లోని పలు నగరాల ప్రజలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం భూమి నుంచి కన్పిస్తుందని ఇటీవల నాసా వెల్లడించింది. "ప్రస్తుతం సూర్యుడి కాంతి దీని మీద ప్రతిబింబించడంతో ఈ స్పేస్ స్టేషన్ భారత వాసులకు కన్పించనుంది. సాధారణంగా చంద్రుడు కూడా మనకు ఇలాగే కన్పిస్తాడు. అయితే, జాబిల్లి అంత ప్రకాశవంతంగా ఉండకపోవడంతో పగటిపూట అంతరిక్ష కేంద్రాన్ని భూమిపై నుంచి మనం గుర్తించలేం. అదే రాత్రివేళల్లో అయితే మెరుస్తూ కన్పిస్తుంది. కొన్ని వారాల పాటు ఇది పలు నగరాల్లో దర్శనమివ్వనుంది" అని నాసా పేర్కొంది.ఈ క్రమంలోనే చెన్నైలో శుక్రవారం రాత్రి 7 గంటలకు కొన్ని నిమిషాల పాటు ఇది కనువిందు చేసింది. మిలమిలా మెరుస్తూ వేగంగా ప్రయాణిస్తూ కన్పించింది. మే 14 వరకు పలు సమయాల్లో మళ్లీ ఈ స్పేస్ స్టేషన్‌ను చూడొచ్చని అంతరిక్ష రంగ నిపుణులు చెబుతున్నారు. నేటి నుంచి ముంబయి, దిల్లీ, బెంగళూరు ప్రాంతాల్లోనూ ఈ దృశ్యం కన్పించనుంది.ఆకాశంలో మెరిసే వస్తువుల్లో మూడో అతిపెద్దది ఈ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రమే. ఇది మానవ నివాసయోగ్యమైన, మానవ నిర్మిత ఉపగ్రహం. భూమికి సగటున 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న దిగువ కక్ష్యలో పరిభ్రమిస్తుంది. ఇది భూమి చుట్టూ ఒకసారి తిరగడానికి 93 నిమిషాలు పడుతుంది. అంటే రోజుకు 15.5 సార్లు భూమిని చుట్టేస్తుంది. అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా, కెనడా సంయుక్తంగా దీన్ని నిర్వహిస్తుంటాయి. అనేక మంది శాస్త్రవేత్తలు భూమి నుంచి వెళ్లి కొన్ని నెలల పాటు ఇందులో పరిశోధనలు సాగిస్తుంటారు.

## తయారీ రంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలుపుతాం

వాటా కాంగ్రెస్ హయాంలోనే అధికంగా ఉందన్నారు. గత పదేళ్లలో ఈ వాటా కేవలం 14శాతం వద్దే చిక్కుకుపోయిందని పేర్కొన్నారు.దేశంలో ఆరోగ్యకర, భయరహిత, విశ్వసనీయమైన వాతావరణం నెలకొల్పడమే పార్టీ తొలి లక్ష్యమని ఖర్గే చెప్పారు. తమ పార్టీనే పరిశ్రమల లైసెన్స్‌లు, నియంత్రణలను 1991లో తొలగించిందని పేర్కొన్నారు. ప్రస్తుత నియమ నిబంధనలను కచ్చితంగా సమీక్షించి అవసరమైన మార్పులు చేస్తామని చెప్పారు. మధ్యలో నిలిచిపోయిన ప్రాజెక్టులను ప్రైవేటు రంగ సాయంతో మళ్లీ పట్టాలెక్కిస్తామని వెల్లడించారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రాజెక్టుల్లో 60శాతం జాప్యం చోటు చేసుకొని ఖర్చు రూ. 5లక్షల కోట్లు పెరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన వీటిని కాంగ్రెస్ పూర్తిచేస్తుందన్నారు.తమ ప్రభుత్వం ఉద్యోగ ఆధారిత రాయితీల పథకాన్ని తీసుకొచ్చి.. కార్పొరేట్‌సంస్థలకు పన్ను మినహాయింపులు ఇస్తామని ఖర్గే వివరించారు. ఇక అన్ని రకాల వ్యాపారాలకు సమాన అవకాశాలను తమ పార్టీ కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఇక అన్ని రకాల వ్యాపారాలకు సమాన అవకాశాలను తమ పార్టీ కల్పిస్తుందని హామీ ఇచ్చారు.కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియాను బలోపేతం చేస్తామని వెల్లడించారు. కృత్రిమ మేధ, రోబోల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## చార్‌ధామ్ యాత్రకు పోటెత్తిన భక్తులు

**గంటల తరబడి కొండల్లో పడిగాపులు..**

చార్ ధామ్ యాత్ర ప్రారంభం కావడంతో వేలాది మంది భక్తులు ఎగబడుతున్నారు. దీంతో శనివారం ఉదయం.. కొండ ప్రాంతాల్లో భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. దీంతో యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలకు వెళ్లే మార్గాల్లో కిలోమీటర్ల పొడవునా భక్తులు గంటల తరబడి వేచిచూస్తున్నారు. చార్ ధామ్ యాత్రలో భాగంగా పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన యమునోత్రి, గంగోత్రి, బద్రీ నాథ్, కేదార్‌నాథ్ ఆలయాల తలుపులను శుక్రవారం తెరిచారు. శీతాకా లం సందర్భంగా మూసివేసిన ఈ నాలుగు ఆలయాలను అక్షయ తృతీ య పండగ సందర్భంగా.. శుక్రవారం తెరిచారు. చార్ ధామ్ యాత్ర మొదలు కావడంతో దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు ఈ నాలుగు జ్యోతిర్లిం గాలను దర్శించు కునేందుకు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పోటెత్తుతున్నారు. దీంతో దర్శనాల కోసం గంటల తరబడి సమయం పడు తోంది. ఇక కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచిచూసిన భక్తులు.. ఆలస్యం కావడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వీడియోలను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తు న్నారు. యాత్రికుల భద్రత, రద్దీ నిర్వ హణకు సంబంధించి అధికారులు సరైన ఏర్పాట్లు చేయ లేదని.. దీంతో ఇరుకైన రహదారిలో సుమారు రెండు గంటలకు పైగా నిలబడ్డామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే యమునోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న పరిస్థితికి సంబంధించిన వీడియోలను ఓ భక్తుడు ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిని ట్యాగ్ చేస్తూ వీడియోలను పోస్ట్ చేశాడు. ఈ పరి స్థితిని దృష్టిలో ఉంచుకుని.. భవిష్యత్‌లో నిర్వహణ ఏర్పాట్లు చేస్తే.. ఎ లాంటి ప్రమాదాలు జరగకుండా అడ్డుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం భక్తులతో కొనసాగుతున్న రద్దీ వల్ల.. ఇరుకైన కొండ ప్రాంతాల్లో ఏదైనా ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా భక్తులు ఈ మహోన్నత ఆలయాలను సందర్శిస్తూ ఉంటారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
12 మే 2024
తెలంగాణ

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యం

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ (ఐపిఎస్.)**



**పెద్దపల్లి,మే 11(జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవీఎంల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద మరియు తిరిగి ఈవీఎం లు స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శనివారం పెద్దపల్లి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో రంగం పల్లి లోని పద్మ గార్డెన్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ,పోలింగ్ భూత్ల వద్ద,ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సీపీ సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డి ఆర్ సి సెంటర్ నుండి ఈవీఎం లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డిఆర్ సీ సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ ఈవీఎం లను వదిలి వెళ్లరాదన్నారు.పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలిపారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ సమావేశంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, సబ్ డివిజన్ సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

**పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- పెద్దపల్లి ,రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- మంథని, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 15 లక్షల 96 వేల మంది ఓటర్లు
- పెద్దపల్లి జిల్లాలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు



**పెద్దపల్లి,మే 11(జనంసాక్షి) :** భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మంథని, మంచిర్యాల , బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు, 1462 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో అత్యవసర సర్వీసుల కింద 1557 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 139 లోకేషన్ లలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, 38 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,131 పోలింగ్ కేంద్రాలలో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు.మే 13న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ఎన్నికల పరిశీలకులతో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది, మైక్రో పరిశీలకులు ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,మే 11(జనంసాక్షి) :** జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావిష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ లో 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లో 290 పోలింగ్ కేంద్రాలకు 339 పోలింగ్ బృందాలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, 3వ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ బృందాలను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యూత్ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక సమస్యాత్మక లోకేషన్ కు ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 47 సమస్యాత్మక లోకేషన్ లకు 57 మంది మైక్రో అబ్జర్వర్లను, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 16 సమస్యాత్మక లోకేషన్ లకు 20 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని అన్నారు.అనంతరం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్కు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ పోలింగ్ బృందాలను, మైక్రో అబ్జర్వర్లను ఆన్లైన్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్త ఆధ్వర్యంలో కేటాయించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, డి.ఈ.ఓ. మాధవి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి. సిబ్బంది అజీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగానే బిడ్డ నడుస్తుందా..?

## బిఆర్ఎస్ నాయకులకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు

- పదేళ్ల పాలనలో వారు ఇచ్చిన హామీలను విస్మరించారు
- పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- కార్నర్ మీటింగ్ లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** బిఆర్ఎస్ నాయకులకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని, పదేళ్ల పాలనలో వారు చేసింది ఏమీ లేదని, అందుకే తెలంగాణ ప్రజలు వారిని గద్దె దించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గాలికి కూలిపోయే వంతెనలను, కృంగిపోయే ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన టిఆర్ఎస్ నాయకులు... పుట్టిన బిడ్డ అప్పుడే ఎందుకు నడవడం లేదు అని అన్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే... 6 గ్యారంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోడ్ అనంతరం తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు, 500 కే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు చేసి చూపించామన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిస్తామని, జూన్ ఆరవ తేదీ తర్వాత ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. మంథని నియోజక వర్గంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మంథని ప్రాంత రైతాంగానికి ఒక చుక్క నీరు ఇవ్వలేదని, అప్పుడు అధికారంలో ఉన్న ఈ ప్రాంత నాయకులు నోరు మెదపలేదని.. తాము, తమ పార్టీ నాయకులు మంథని ప్రాంతానికి సాగునీరు అందించాకే కాళేశ్వరం నీళ్లు బయటకు తరలించాలని పెద్దపల్లిలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రశ్నించిన తనపై, తనతోపాటు తమ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంథని ప్రాంతంలో పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. శ్రీపాద కాలనీలో పెండింగ్ సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలోనే చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు మదర్స్ డే వేడుకలు..

**కరీంనగర్ బ్యూరో, మే 11 (జనం సాక్షి) :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137/ఎ వారి ఆధ్వర్యంలో ముందస్తు మదర్స్ డే వేడుకలను స్థానిక కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళ సభ్యులను మదర్స్ డే సందర్భంగా సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137/ఎ జిల్లా గవర్నర్ చెర్మాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ బోర్డు మెంబర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజినీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమార స్వామి, పాస్ట్ డిస్టిక్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వరరావు , వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ -1, శ్రీనివాస్ గాంధీ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ -2మహేష్ , సాగర్ రెడ్డి, శ్యామ్ పులాల తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ... కనిపించే దేవత అమ్మా అని అమ్మ ప్రేమ, అనురాగం వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మాతృమూర్తులను గౌరవించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.



## కారు గుర్తుకే ఓట్ వేయండి..

**ఇబ్రహింపట్నం , మే 11,(జనంసాక్షి)** మండలం లోని బర్దిపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జజాల భీమేశ్వరి జగన్, జడ్పీటిసి భారతి రమేష్, వైస్ ఎంపిపి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సంగం సాగర్ మరియు పార్టీ అధ్యక్షుడు దశరథ్ రెడ్డి,యువకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఏడో వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో నాయి బ్రాహ్మణులు, రజకులు, ఉస్మాన్ పుర మైనార్టీలు, వెంకటాపూర్, అక్కే పెల్లి, రామయపల్లి, సిద్దపల్లె ఆదివారంపేట, ముత్తారం మండలం రామకృష్ణాపూర్, రామగిరి మండలం నుండి పెద్ద సంఖ్యలో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి శ్రీధర్ బాబు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మే 13 న ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## వీణవంక మండల అప్పీలెట్ అధికారిపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు



**వీణవంక మే 11 (జనం సాక్షి):** వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన వద్దేపల్లి రాజగోపాల్ వీణవంక మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ తాను మార్చి 21,2024 సంవత్సరంలో కొనుగోలు చేసిన గృహంకు సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా దాంతో పాటు అదే గ్రామములోనీ 2-92,2-92/ 1 యొక్క విస్తీర్ణం కొరకు దరఖాస్తు చేసుకోగా స్పష్టమైన సమాచారం అధికారులు ఇవ్వలేనందున తిరిగి ఏప్రిల్ 25. 2024 న అపిలేట్ అధికారికి సమాచార చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వనందున జిల్లా కలెక్టర్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి, భద్రత బిజెపి తోనే సాధ్యం

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీ స్కీంల హామీతో ప్రజలను మోసం చేసింది..
- బండి సంజయ్ కుమార్ పక్క లోకల్ .. జనంలో ఉండే నాయకుడు..
- కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు పొలిటికల్ టూరిస్టులు.. కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యండి..
- బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి..
- ఎన్నికల ప్రచారంలో సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు,. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర వ్యాఖ్యలు..



**కరీంనగర్ బ్యూరో, మే 11 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి, భద్రత కేవలం బిజెపితోనే సాధ్యమని, పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలన తీరును , 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును గమనించాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి అభ్యర్థి ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక బిజెపి శ్రేణితో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నమూనా యొక్క బ్యాలెట్ తో ప్రజల వద్దకు వెళ్లి బిజెపి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదంతో బిజెపి ప్రభుత్వం గత పదేళ్లుగా విజయవంతంగాముందుకు సాగుతుందన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆదర అభిమానాలు బిజెపికి ఉన్నాయన్నారు. అందుకే ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ దేశంలో రావాలనే బలమైన ఆకాంక్ష ప్రజల్లో తీవ్రంగా ఉందన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ అన్ని రంగాల్లో దేశాన్ని వెనుకకు నెట్టిందని, ప్రజల విశ్వాసాన్ని కూడా కోల్పోయిందన్నారు. తిరిగి ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త ఎత్తుగడలతో ముందుకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ స్కీం ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరుగ్యారంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీని కూడా సక్రమంగా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీల స్కీంలు సక్రమంగా అమలు కాకపోవడంతో ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల రద్దు అంశాన్ని తెరపైకి తెచ్చి గందరగోళం సృష్టించడానికి ప్రయత్నాలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ చెప్పేటివి జూట మాటలని ప్రజలకు అర్థమైందన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దేనన్నారు. ముఖ్యంగా కరీంనగర్లో బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఏకమవుతున్నారని, వారిద్దరూ బండి సంజయ్ కుమార్, బిజెపి లక్ష్యంగానే విమర్శలు చేస్తున్నారన్నారు తప్ప కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు ఒకరికొకరు ఎలాంటి విమర్శలు చేయకపోవడాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. బండి సంజయ్ కుమార్ పక్కా లోకల్ , జనంలో ఉండే నాయకుడని, కాంగ్రెస్ , బిఆర్ఎస్ అభ్యర్థులు పొలిటికల్ టూరిస్టు లాంటివారన్నారు. దేశంలో అధికారంలోకి రాని, రాష్ట్రంలో అధికారంలో లేని బిఆర్ఎస్ కు ఓటు వేయడం వృధా అనే భావన ప్రజల్లో ఉందన్నారు. ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్లో పరిధి లో బిఆర్ఎస్ పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ఆ పార్టీలోని ప్రజా ప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు పార్టీ మనగడ, భవిష్యత్తుపై నమ్మకం లేకుండా పోయిందని అందుకే ఇతర పార్టీలోకి వలసపోతున్నారన్ని బిఆర్ఎస్ పార్టీ చెల్లని నోటు లాంటిదన్నారు. దేశంలో మోడీ ఉండాలి, కరీంనగర్లో బండి సంజయ్ ఉండాలనే బలమైన ఆకాంక్ష పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల్లో ఉందన్నారు. ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రచార కార్యక్రమం ముగింపు అనంతరం బిజెపి దేశంలో తిరిగి మూడవసారి అధికారంలోకి రావాలని, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ రామ సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బిజెపి బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి, కొత్తూరి శ్రీనివాస్, బండి స్వరాజ్, అనుమట్ల ప్రశాంత్, నూనే గణేష్, వంశీ కృష్ణ, ప్రదీప్, మధు, సాయిరాం, నాగరాజు, బండి శివ తదితరులు పాల్గొన్నారు.

# యువ రెజ్లర్ ఉడుంపట్టు



భారత యువ రెజ్లర్ నిశా దహియా సంచలనం సృష్టించింది. అద్భుత విజయంతో ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు కైవసం చేసుకుంది. టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో జరిగిన వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయర్ పోటీల్లో 24 ఏండ్ల నిశా తన ఉడుం పట్టుతో చెలరేగింది. 68 కిలోల విభాగంలో బరిలోకి దిగిన ఆమె కీలక పోరులో తడాఖా చూపించింది. శని వారం జరిగిన సెమీఫైనల్లో నిశా దుమ్మురేపింది. రొమేనియాకు చెందిన అలెగ్జాండ్ర అంఘేల్‌ను చిత్తు చేసింది. ఏకపక్ష పోరులో 8-4పై గెలుపొందిన నిశా ఫైనల్‌కు దూసుకెళ్లి విశ్వ క్రీడలకు అర్హత సాధించింది. తద్వారా ఈ ఘనత సాధించిన ఐదో మహిళా రెజ్లర్‌గా రికార్డు సొంతం చేసుకుంది. రెజ్లర్లకు కేరాఫ్ అయిన హర్యానాలోని రోహతక్‌లో నిశా పుట్టి పెరిగింది. చిన్నప్పటి నుంచి కుస్తీ పోటీల్లో పాల్గొన్న అక్కడి చోటు రామ్ స్టేడియంలో అనుభవజ్ఞులైన కోచ్‌లు వద్ద రెజ్లింగ్‌లో మెలకువలు నేర్చుకుంది. ఆమె టీనేజ్‌లోనే అద్భుత విజయాలు సాధించింది. అంతేకాదు ప్రపంచ చాంపియన్‌షిప్ అండర్ -23లో కాంస్య కొల్లగొట్టిన నిశా.. భవిష్యత్ ఆశాకిరణంగా ప్రశంసలు అందుకుంది. కుటుంబం, కోచ్‌లు, ఈ దేశం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిశా మరోసారి నిజం చేసింది. వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయర్‌లో తన కుస్తీ పవర్ చూపించి ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు ఖారారు చేసుకుంది.

# నూటొక్క సెంచరీ..వీరులు వీళ్లే..!

: పొట్టి ఫార్మాట్‌కు ఫుల్ క్రేజ్ తెచ్చిన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సెంచరీల శతకం పూర్తి అయింది. 2008 ఆరంభ సీజన్ నుంచి ఇప్పటివరకూ వంద సెంచరీలు నమోదయ్యాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ హిట్టర్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌తో మొదలు.. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ వరకు సెంచరీ కొట్టిన చిచ్చరపిడుగులు చాలామందే. అయితే.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సెంచరీలు నమోదైంది మాత్రం పదిహేడో సీజన్‌లోనే.

మార్చి 22న పదిహేడో సీజన్ షురూ కాగా.. ఆర్సీబీ మాజీ సారథి విరాట్ కోహ్లీ తొలి వంద కొట్టాడు. విరాట్ విజృంభణను మరువక ముందే రాజస్థాన్ స్టార్ ఓపెనర్ జోస్ బట్లర్ రెండు శతకాలతో గర్జించాడు. ఇక టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, రాజస్థాన్ కుర్ర కెరటం యశస్వీ జైస్వాల్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, యువ తరంగం సాయి సుదర్శన్‌లు వంద కొట్టి మురిసిపోయారు.

భారత క్రికెటర్లకు తామేమీ తక్కువ కాదన్నట్టు కోల్‌కతా ఓపెనర్ సునీల్ నరైన్, బెంగళూరు ఆల్ రౌండర్ విల్ జాక్స్, లక్నోసూపర్ జెయింట్స్ విధ్వంసక ఆటగాడు మార్కస్ స్టోయినిస్, సన్‌రైజర్స్ చిచ్చరపిడుగు ట్రావిస్ హెడ్, పంజాబ్ కింగ్స్ ఓపెనర్ జానీ బెయిర్‌స్టోలు శతకనాదంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. సీజన్ల వారీగా.. సీజన్ల వారీగా చూస్తే తొలి సీజన్‌లో ఆరు, 2009 లో రెండు శతకాలు నమోదయ్యా యి. ఆ తర్వాత సీజన్ నుంచి హిట్టర్ల విధ్వంసానికి బౌలర్లు కుదేలయ్యారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సెంచరీల రికార్డు కోహ్లీ పేరిట ఉంది. విరాట్ 8 శతకాలు బాదగా.. జోస్ బట్లర్ ఏడు, క్రిస్ గేల్ ఏడు సార్లు వంద కొట్టాడు. 2008 -ఆరు సెంచరీలు నమోదయ్యాయి. మెక్‌కల్లమ్(158 నాటౌట్, కోల్‌కతా), మైక్ హస్సీ(116 నాటౌట్ చెన్నై), ఆండ్రూ సైమండ్స్(117 నాటౌట్, దక్కన్ చార్జర్స్), ఆడమ్ గిల్ క్రిస్ట్ (109 నాటౌట్, దక్కన్ చార్జర్స్), సనత్ జయసూర్య(114 నాటౌట్, ముంబై ఇండియన్స్), షాన్ మార్ష్(115 పంజాబ్ కింగ్స్).



# ఏడేండ్ల బంధానికి గుడ్ బై..



ఫ్రాన్స్ స్టార్ ఫుట్‌బాలర్ కిలియన్ ఎంబాపే కీలక నిర్ణయం తీసుకున్నాడు. పారిస్ సెయింట్ జర్మనీ క్లబ్‌ను వీడడంపై కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్దతకు తెరదించాడు. ఏడేండ్లుగా పీఎస్‌జీతో ఉన్న బంధానికి ముగింపు పలికాడు. అవును.. ఆ క్లబ్‌తో తెగ తెంపులు చేసుకుంటున్నట్లు ఎంబాపే వెల్లడించాడు. శనివారం ఈ స్టార్ ఫుట్‌బాలర్ నాలుగు నిమిషాల వీడియో విడుదల చేశాడు. అందులో తాను పీఎస్‌జీకి గుడ్ బై చెప్తున్నా నని ఎంబాబే తెలిపాడు. అయితే.. తర్వాత అతడు ఏ క్లబ్‌లో చేరుతాడు? అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# మా కెప్టెన్ మంచోడు

ఓ వైపు ముంబయి జట్టులో ఆటగాళ్ల మధ్య విభేదాలు.. మరోవైపు కెప్టెన్ హార్దిక్‌పైసీనియర్ల అసంతృప్తి అంటూ కథనాలు వస్తున్నాయి. ఐపీఎల్ 17వ సీజన్‌లో ముంబయి ఆటతీరు కూడా దారుణంగానే ఉంది. అట్టడుగున నుంచి రెండో స్థానంలో ఉంది. ఇలాంటి వివాదాల నేపథ్యంలో తమ జట్టు కెప్టెన్‌ను వెనకేసుకొచ్చాడు ముంబయి పేసర్ గెరాల్డ్ కొయిట్జీ. కోల్‌కతాతో మ్యాచ్ నేపథ్యంలో గెరాల్డ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "హార్దిక్ పాండ్య కెప్టెన్సీ చాలా బాగుంది. ఇప్పటివరకు విభిన్నమైన సారథ్య శైలిని చూసి ఉంటాం. ఇతడు మాత్రం కొత్త స్టైల్‌తో తనకంటూ గుర్తింపు పొందాడు. ఎవరి సారథ్యమూ ఒకేలా ఉండదు. వ్యక్తినిబట్టి కెప్టెన్సీ మారుతూ ఉంటుంది. జట్టులోని ప్రతిఒక్కరిలోనూ స్ఫూర్తి నింపడంలో హార్దిక్ ముందుంటాడు. మ్యాచ్ ప్రణాళిక విషయంలో పూర్తి స్పష్టతతో ఉంటాడు. పాండ్య సారథ్యం ఎవరికీ తీసిపోదు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆటగాడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ అద్భుతమైన వ్యక్తి. ఈ ఐపీఎల్‌లో అతడికంటే మరెవరూ అద్భుతంగా బౌలింగ్ వేసినవారు లేరు. నిలకడగా, కచ్చితత్వంతో కూడిన అతడి ప్రదర్శన మాకు చాలా స్ఫూర్తివంతం" అని కొయిట్జీ వ్యాఖ్యానించాడు.

# రిషభ్ పంత్‌పై నిషేధం..

ఐపీఎల్ పదిహేడో సీజన్‌తో పునరాగమనం చేసిన రిషభ్ పంత్ జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడు. నాయకుడిగా, వికెట్‌కీపర్‌గా రాణిస్తూ.. ధనాధన్ బ్యాటింగ్‌తో ఢిల్లీ విజయాల్లో కీలకం అవుతున్నాడు. అయితే.. ప్లే ఆఫ్స్ బెర్తుపై కన్నేసిన పంత్‌కు భారీ షాక్ తగిలింది. ఐపీఎల్ కోడ్ ఉల్లంఘించినందుకు అతడిపై బీసీసీఐ ఒక మ్యాచ్ నిషేధం విధించింది. దాంతో, ప్లే ఆఫ్స్‌కు ముందు పంత్ ఒక మ్యాచ్‌కు దూరం కానున్నాడు. అసలేం జరిగిందంటే..? రాజస్థాన్ రాయల్స్‌తో మే 7న జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ నిర్ణీత సమయంలో ఓవర్లలో కోటా పూర్తి చేయలేదు. దాంతో, మ్యాచ్ రెఫరీ ఈ విషయమై పంత్‌పై ఐపీఎల్ కోడ్ కమిటీకి ఫిర్యాదు చేశాడు.ఇప్పటికే రెండు సార్లు జరిమానాతో బతికిపోయిన పంత్.. మూడోసారి అదే పొరపాటు చేశాడు. దాంతో, ఐపీఎల్ కమిటీ ఢిల్లీ సారథిపై కఠినంగా వ్యవహరిస్తూ భారీ ఫైన్‌తో పాటు ఒక్క మ్యాచ్ నిషేధం నిర్ణయం తీసుకుంది.ఇంతకు ముందు పంత్‌కు స్లో ఓవర్ రేటు నెపంతో రూ. 12 లక్షలు, రూ. 24 లక్షల జరిమానా పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆరు విజయాలతో ఐదో స్థానంలో ఉన్న ఢిల్లీకి మరో రెండు మ్యాచులు ఉన్నాయి. ఆర్సీబీ, లక్నోపై పంత్ సేన భారీ తేడాతో గెలిస్తే 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరే చాన్స్ ఉంది. పదిహేడీ సీజన్‌లో నిషేధానికి గురైన రెండో ఆటగాడిగా పంత్ నిలిచాడు. అతడి కంటే ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ పేసర్ హర్షిత్ రానా ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ మయాంక్ అగర్వాల్‌కు ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన రానా.. ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అభిషేక్ పొరెల్‌ను బౌల్డ్ చేశాక ఫ్లయింగ్ ఇవ్వబోయి.. డగౌట్‌కు దారి చూపాడు. దాంతో, వరుసగా రెండుసార్లు ఐపీఎల్ కోడ్ ఉల్లంఘించిన అతడిపై నిషేధం పడింది.



# వామ్మో వాటర్ బాటిల్

## సెర్బియా స్టార్ జకోవిచ్ తలపై పడిన వాటర్ బాటిల్..



ప్రపంచ నంబర్ వన్, సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్‌కు షాకింగ్ అనుభవం ఎదురైంది. ఇటలీలోని రోమ్‌లో జరుగుతున్న ఇటాలియన్ ఓపెన్‌లో అతడి తలపై వాటర్ బాటిల్ పడింది. మ్యాచ్ అనంతరం ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్ ఇస్తున్న సమయంలో అనుకోకుండా వాటర్ బాటిల్ వచ్చి నేరుగా జకోవిచ్ తలకు తగిలింది. జకోవిచ్ ఇటాలియన్ ఓపెన్‌లో శుక్రవారం ఫ్రాన్స్‌కు చెందిన కొరెంటిన్ మౌటెట్‌పై రెండో రౌండ్‌లో విజయం సాధించాడు. అనంతరం కోర్టును వీడుతూ.. ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్ ఇస్తున్నాడు. ఆ సమయంలో ఓ వ్యక్తి బ్యాగ్‌లోంచి అనుకోకుండా వాటర్ బాటిల్ జారి నేరుగా జకోవిచ్ తలపై పడింది. దీంతో అతడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన అధికా రులు అతడికి సాయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ ఘటనపై టెన్నిస్ స్టార్ ఎక్స్ వేదికగా స్పందించారు. అనుకోకుండా ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం తాను బాగున్నానని, హోటల్ గదిలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐస్ ప్యాక్‌తో కాస్త రిలీఫ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆదివారం జరగబోయే మ్యాచ్‌లో కలుద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## నేను ఏ నిర్ణయం తీసుకొన్నా షారుక్ మద్దతు ఉంటుంది: గంభీర్

ఇటీవల హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అనంతరం లఖ్‌నవూ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్‌కు దాని యజమాని సంజీవ్ గోయంక క్లాస్ తీసుకొన్నట్లు వస్తున్న వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈనేపథ్యంలో కేకేఆర్ జట్టు మెంటార్ గౌతం గంభీర్ తనకు షారుక్ ఖాన్‌తో ఉన్న బంధాన్ని వెల్లడించాడు. తమ ఇద్దరి మధ్య మంచి విశ్వాసం ఉందని పేర్కొన్నాడు. "నాకు షారుక్‌తో అద్భుతమైన సంబంధం ఉంది. నా మటుకు అతడు అత్యుత్తమ యజమాని. చాలా హుందాగా, భేషజాలు లేకుండా వ్యవహరిస్తాడు. ఎప్పుడూ క్రికెట్‌లో జోక్యం చేసుకొంటాడని నేను అనుకోను. ఎందుకంటే నిర్ణయాలను స్వేచ్ఛగా తీసుకోవడం అనేది నాకు చాలా పెద్ద విషయం. ఎలాంటి నిర్ణయం తీసుకొన్నా అతడు కచ్చితంగా నాకు అండగా ఉంటాడు. అందువల్లే సానుకూల ఫలితాలు సాధిస్తున్నాం. నేను 2011లో కేకేఆర్‌తో కలిసి పనిచేయడం మొదలుపెట్టిన నాటినుంచి అతడితో మంచి సంబంధాలున్నాయి. నాకు కేకేఆర్‌తో భావోద్వేగ బంధం ఉంది. ఏ అనుబంధమైనా విశ్వాసంతో మొదలవుతుంది. బంధాన్ని అదే సుదీర్ఘకాలం తీసుకెళుతుంది. మా ఇద్దరి మధ్య అది ఉంది. అతడు క్రికెట్ అంశాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోడు. నా నిర్ణయాలు జట్టు శ్రేయస్సు కోసమే అని నమ్ముతాడు" అని గంభీర్ వెల్లడించాడు.



## శాసనసభాపతి ప్రసాద్‌ను
# మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ నేతలు

**తాండూరు, (జనంసాక్షి) :** తాండూరు పట్టణం విలేమున్ పాఠశాల మైదానంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జన జాతర భారీ బహిరంగ సభను నిర్వహించారు ఈ కార్యక్రమా నికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు అదేవిధంగా కోఆప్షన్ మెంబర్ వెంకట్ రామునాయక్ ఇమధ్యలోనే కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అందరితో కలిసి మెలిసి పార్టీ సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

**జనజాతర బహిరంగ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు: మాజీ కౌన్సిల్ పరిమళ రవీందర్**

**తాండూరు మే 11( జనంసాక్షి) :** జనజాతర బారీ బహిరంగ సభకు పట్టణంలో ని 23వ వార్డు వాల్మీకి నగర్ మాజీ కౌన్సిలర్ పరిమళ రవిందర్ ఆద్వర్యంలో తరలివెళ్ళారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించే జనజాతర సభకు 23వ వార్డు నుండి భరత్ కుమార్ రెడ్డి సిద్దు మంజుల బోయ శ్రీనివాస్ శివ కే శ్రీనివాస్ వార్డు సభ్యులతో కలిసి భారీ ఎత్తున సుమారు 500 మంది వరకు వార్డులో ప్రచారం నిర్వహిస్తూ జన జాతర భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిల్ పరిమళ రవిందర్ మాట్లాడుతూచేవేళ్లపార్లమేంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్షంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

## దమ్మాయిగూడలో మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రచారం

**కీసర, మే 11 (జనంసాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిదిలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకుర మల్లారెడ్డి ఇంటి ఇంటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్ని కారు గుర్తుకు ఓటు వేసి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని ఎంపీ గా గెలిపించలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్‌ను గెలిపించండి





## ∘ రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు లక్ష్యంగా సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**ఖమ్మం, మే 11 (జనం సాక్షి):**
సిపిఎం-పార్టీ బలపరుస్తున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కోరుకుంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలో 300 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ర్యాలీ సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నుండి ప్రారంభమై బైపాస్ రోడ్డు మీదుగా ఎన్.టి.ఆర్.సర్కిల్, ఇల్లందు క్రాస్‌రోడ్, జడ్‌పి సెంటర్, వైరా రోడ్డు, పాత బస్టాండ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎన్.ఎస్.టి.రోడ్డు, సరిత క్లినిక్ సెంటర్, నిర్మల్ హృదయ్ స్కూల్ మీదుగా సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ ర్యాలీని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని ప్రజలను, పార్టీ శ్రేణులను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్ష పార్టీలు కలిపి కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని, దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, అధిక ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లతో పాటు అన్ని ధరలు విపరీతంగా పెరిగి దేశంలో సంక్షోభం వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అండగా మోడీ వున్నారని తెలిపారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడిరచి రాజ్యాంగాన్ని, లౌకిక విధానాలను పరిరక్షించే ఇండియా కూటమి ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్. ప్రకాష్, నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్ కె మీరా, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, హిమాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి బీజేపీకే ఉంది





## కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**వికారాబాద్ రూరల్ మే 11 (జనం సాక్షి) :**
కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలను తరిమి వేసే శక్తి ఒక భారతీయ జనతా పార్టీకే ఉందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన్చుతూ ఏమీ చేయలేక పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. కానీ ప్రధాని మోడీ మాత్రం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్ మందిర నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోనూ కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తుచేశారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్‌ను రాష్ట్రం నుంచి తరిమే శక్తి బీఆర్ఎస్‌కు లేదని, కేవలం బీజేపీకే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని ఫైర్ అయ్యారు.

సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని అమిత్ షా మండి పడ్డారు. సర్జికల్ స్ట్రైక్ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులను ఏరిపారే శామని స్పష్టంచేశారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా వికారాబాద్ లో జరిగిన బీజేపీ జనసభ పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే ను పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు.

తెలంగాణ ప్రజలకు కశ్మీర్ తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ద పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్ర వాదులను కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి మల్లారెడ్డి సదానంద రెడ్డి శివరాజ్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**కాప్రా, మే 11 (జనంసాక్షి) :**
మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కొరకు శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయం నగర్, వాసవి శివానగర్, గణేష్ నగర్, గాంధీనగర్, సోనియా గాంధీ నగర్ ఓల్డ్, సోనియా గాంధీ నగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ.. కరపత్రాలు అందజేసి నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులను తెలియజేస్తూ.. గిరిజన మోర్చా జిల్లా నాయకుడు ఇస్లావత్ హరినాయక్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బెతి సుభాష్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు చంద్రమౌళి, కాసుల సురేందర్ గౌడ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాదం, లక్ష్మణ్ గౌడ్, కొమ్ము నర్సింగ్ రావు, గణేష్ ముదిరాజ్, నాగమణి, వంశరాజ్ మల్లేష్, అప్పి నాయి, తాటి కంటి సంపత్, కొండ సత్యనారాయణ, విద్యాసాగర్, వెంకటేష్, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెఎంసిలో హోరెత్తించిన కాంగ్రెస్ ప్రచారం



**రాజేంద్రనగర్, మే10 (జనం సాక్షి) :**
పార్లమెంటు ఎన్నికల చివరిరోజు ప్రచారం తెర పడడంతో శనివారం బండ్లగూడ జగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు వందల సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జై తెలంగాణ జై కాంగ్రెస్ నినాదాలతో వీధి వీధినా కాంగ్రెస్ జెండాలు చేత్తో పట్టుకొని ఓట్ ఫర్ కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నినాదాలతో హోరెత్తించారు. ఆకర్షణీయమైన జీప్‌తో చూపరులను ఆకట్టుకుంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు యువకులు కలిసి హిమాయత్ సాగర్ నుండి దర్గా రిలీజ్, కిస్మత్పూర్, బండ్లగూడ జాగీర్, పీరం చెరువు, హైదర్షకోట్, గంధంగూడ, బైరాగి గూడ వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కార్పొరేటర్లు, గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎస్సి, బిసి, మైనారిటీ, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటేద్దాం.. ఛలోఛలో

## సొంతూర్లకు బయలుదేరిన నగరవాసులు



ఎంజీబీఎస్ నుంచి బస్సుల్లోకి ఎక్కుతున్న ప్రయాణికులు

- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్
- విజయవాడ బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు

**హైదరాబాద్, మే 11 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్‌కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళుతున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఇప్పటికే అనేక మంది వెళ్లిపోగా.. మరికొందరు ఉదయం నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎంజీబీఎస్ వద్ద సొంతూళ్లకు ఓటు హక్కు వినియోగించు కోవడానికి వెళ్తున్న వారితో బస్టాండ్ కిక్కిరిసి పోయింది. అయితే ఆర్టీసీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, కోదాడ మార్గాల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లకు గురయ్యారు. నగరంలోని అన్ని బస్ స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఎంజీబీఎస్, జేబీఎస్, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వరసగా మూడు రోజుల సెలవులు, ఓటు వినియోగం నేపథ్యంలో నగర వాసులు సొంతుళ్ల బాటపట్టారు. స్పెషల్ బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటలకొద్దీ పడిగాపులుకాస్తున్న పరిస్థితి కనిపించింది. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్‌లో చార్జీల మోత మోగుతోంది. ప్రైవేట్ ట్రావెల్స్ రద్దీని తమకు అనుకూలంగా మార్చుకుంటూ.. క్యాష్ చేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ, బెంగళూరు వెళ్లే వారికి అదనపు చార్జీలతో బాదుతున్నారు. దాదాపు 50శాతం టికెట్ రేట్లను ప్రైవేట్ ట్రావెల్స్ పెంచేశాయి. ఏసీ స్లీపర్ క్లాస్ బస్సులపై రూ.3 వేల వరకు చార్జీలను ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు పెంచేశారు. ఎన్నికల నేపథ్యంలో ఏపీలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలి వెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారంతా అక్కడికి బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారితో హైదరాబాద్–విజయవాడ హైవేపై పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. వారాంతం కావడం, పోలింగ్‌కు కేవలం రెండు రోజులే మిగిలి ఉండటంతో శనివారం వేకువజాము నుంచే హైవేపై భారీ రద్దీ నెలకొంది. ఆయా వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపు వెళ్తున్నాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డుపైకి చేరుకోవడంతో పలుచోట్ల నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్ శివారు హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.



చౌటుప్పల్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

# ఓట్లు వేసేందుకు బయల్దేరి.. బస్ షెల్టర్ వద్దే ప్రాణాలొదిలి..

- బస్ షెల్టర్ లోకి దూసుకెళ్లిన ఇసుక లారీ..
- ఇద్దరు వలసవాదుల దుర్మరణం..
- మరో ఇద్దరి పరిస్థితి విషమం..







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాకు కొంతమంది వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రాకు వెళ్లి ఓట్లు వేసి తిరిగి వద్దామని కొందరు వలసవాదులు శనివారం సాయంత్రం భూపాలపల్లి నుండి బయలుదేరారు. అద్దె ఇంటి నుండి బస్సు సెల్టర్ వరకు వచ్చి బస్సు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో యమపాశంలా ఓ ఇసుక లారీ యమపాశంలా బస్సు షెల్టర్ మీదుగా దూసుకు రావడంతో అక్కడ వేచి ఉన్న వలసవాదుల్లో ఇద్దరు దర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. హృదయవిదారకమైన ఈ ఘటన వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.

ఏపీలోని విజయనగరం జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన గవర ముసలి నాయుడు (25), మహబూబ్ నగర్ జిల్లా నిజాంపూర్ గ్రామ వాసి వాకిటి సత్యనారాయణ సింగరేణి ఓపెన్ కాస్ట్ గనిలో కాంట్రాక్ట్ వర్కర్లుగా పనిచేస్తున్నారు. సత్యనారాయణ, ముసలి నాయుడు తో పాటు మరికొందరు భూపాలపల్లి జిల్లా నుండి సొంతూళ్లకు పయనమై జిల్లాకేంద్రం శివారు మంజూర్ నగర్ బస్ షెల్టర్ వద్ద బస్సుకోసం వేచి చూస్తున్న క్రమంలో ఓ ఇసుక లారీ ఆకస్మికంగా అతివేగంతో బస్ షెల్టర్ ను ధ్వంసం చేసుకుంటూ, ప్రయాణీకులపై నుండి వెళ్లింది. ఆకస్మాత్తుగా సంభవించిన ఈ సంఘటనలో సత్యనారాయణ, ముసలి నాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. లారీ దూసుకెళ్లిన ఈ సంఘటనతో అక్కడే చుట్టుపక్కల ఉన్న వారు ఒక్క సారిగా షాక్ కు గురయ్యారు. ఇసుక లారీ అదుపు తప్పి స్పీడ్ గా బస్ షెల్టర్ వైపు రావడమేంటని ప్రశ్నించుకుంటున్న సమయంలోనే ఇద్దరు ప్రయాణీకులు మృతి చెందారనే అరుపులు వినిపించాయి. స్థానికులు వెంటనే 108 కు ఫోన్ చేయగా వచ్చి గాయపడిన వారిని హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సౌత్ ఆఫ్రికా బీఆర్ఎస్ శాఖ వింటర్ బ్లాంకెట్ డ్రైవ్







**హైదరాబాద్, మే 11 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రతి చలికాలంలో సౌత్ ఆఫ్రికా లోని వివిధ ప్రాంతాలలో దుప్పట్ల పంపిణి చేస్తారు , ఈ సంవత్సరం కూడా సౌత్ ఆఫ్రికా బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. సౌత్ ఆఫ్రికా బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు గుర్రాల నాగరాజు మాట్లాడుతూ సమీప పోలీస్ స్టేషన్ విక్టిమ్ ఎంపవర్మెంట్ సెంటర్ లో కార్య వర్గ సభ్యులతో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. వారి ద్వారా పేదలకు ప్రతి సంవత్సరం శీతాకాలంలో దుప్పట్ల పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. సౌత్ ఆఫ్రికా పోలీస్ సభ్యులు జర్జంట్ ఎంపుట్ల మాట్లాడుతూ బీఆర్ఎస్ శాఖ గత 6 సంవత్సరాలుగా ఏ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నారు. ఆ శాఖ సభ్యులను అభినందిస్తున్నామని అన్నారు. దీని వాళ్ళ వివిధ రకాలుగా రోడాల్సి వున్నవారికి శీతాకాలంలో సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కమిటీ సభ్యులు హరీష్ రంగ, అరవింద్ చీకోటి, సౌజన్ రావు, శివా రెడ్డి, సాయి వేముల, ఉమా మేహేశ్వర్ పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి

**హైదరాబాద్, మే 11 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితదేనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత గెలుపుకోసం శనివారం మర్రి రాజశేఖర్‌రెడ్డి కంటోన్మెంట్‌లో నివేదితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బోయినపల్లి సౌజన్యకాలనీలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఉప ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితాప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరికృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్, వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళానేతలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత పార్టీలు

- ఢిల్లీలో తెలంగాణ హక్కులు కాపాడాలంటే బీఆర్ఎస్ గెలవాలి
- ఎంపీ టికెట్ ఇస్తే కాంగ్రెస్లో చేరిన దొంగబుద్ధి కడియం ది
- బిజెపి అభ్యర్థి ఆరూరి భూ కబ్జాకూరు
- ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలిపోతుంది
- సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, మే 11 (జనంసాక్షి) :** కాంగ్రెస్, బిజెపి మోసపూరిత పార్టీలని, ఆ పార్టీల మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించి, ఆ పార్టీలను పాతాళానికి తొక్కలని, పేదోడు ఉద్యమకారుడు, బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల కేంద్రంలోనీ రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ముఖ్య అతిథులుగా మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ తో కలిసి మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు, రాష్ట్రంలో మంచి పరిపాలన దక్షకుడు మాజీ సీఎం కేసీఆర్ను ప్రజలు ఓడించి, ప్రజలకు మోసపూరిత గ్యారెంటీ లను ప్రకటించి ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డిని సీఎం చేస్తే, ఇప్పటికే రాష్ట్రాన్ని దోచుకు తింటున్నాడని ఆరోపించారు, ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని జోషి అని చెప్పారు, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికే రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి ,రుణమాఫీ, ఉచిత కరెంటు పింఛన్లు, వంటి పథకాలలో మార్పు తెచ్చిందని విమర్శించారు, కడియం శ్రీహరి కి రాజకీయ దీక్ష పెట్టింది మా కుటుంబమేనన్నారు, కడియం శ్రీహరికి ఎంపీ టికెట్ ఇస్తే కాంగ్రెస్లో చేరిన దొంగబుద్ధి కడియం శ్రీహరిది అని విమర్శించారు. బిజెపి అభ్యర్థి అరుణ్ రమేష్ బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించిన భూ కబ్జాదారుడని దుయ్యబట్టారు, ఉద్యమకారుడు పేదవాడు మచ్చలేని మనిషి టిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ అన్నారు, ప్రశ్నించే గొంతులను పార్లమెంట్ కు పంపిద్దామని, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మోసపూరిత ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు టీవీ ద్వారా వివరించారు, కాంగ్రెస్ వాళ్లు దేవుళ్ల మీద ఓట్లు వేస్తున్నారు. ఈ ఎన్నిక రాజకీయ ద్రోహులకు ఒక నిఖార్సైన తెలంగాణ ఉద్యమ కారుడికీ మధ్య జరుగుతుందనీ, ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ కుమార్ కు పాలకుర్తి నుండి భారీ మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. అనంతరం మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం నాయకత్వంలో గ్రామాలు వెలుగులోకి వచ్చాయి, రైతులు బాగుపడ్డారు, వ్యవసాయం పండగ అయ్యిందన్నారు, వెనుక పడిన వర్గాలు వెలుగులోకి వచ్చినాయన్నారు, ఈ కాంగ్రెస్ పార్టీ చేసిన అవాస్తవ వాగ్దానాలను తిప్పి కొట్టి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలనీ పిలుపునిచ్చారు. బీజేపీ ,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేస్తే మురికి కాలువలో వేసినట్లే, అన్నారు, సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మానవాళి సృష్టికి మూలం తల్లి

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- నేడు అంతర్జాతీయ మాతృ దినోత్సవం



**వరంగల్ బ్యూరో, మే 11 (జనం సాక్షి) :** ఈ విశ్వాన్ని సృష్టించిన శక్తిని దైవంగా భావిస్తే, మానవాళి సృష్టికి మూలమైన తల్లి కూడా దైవమేనని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని (మార్చి 12) పురస్కరించుకుని మంత్రి సురేఖ మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికంగా మార్చి 12న మాతృ దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పటికీ ప్రతి రోజు మాతృమూర్తుల దినోత్సవమేనని, కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో తల్లి పాత్రకున్న విలువ అలాంటిదని అన్నారు. సృష్టిలో స్త్రీ పాత్ర వైవిధ్యభరితమైనదని, ఒక మహిళ తాను తల్లి అయ్యాక మరో జన్మ ఎత్తి ఈ ప్రపంచానికి కొత్తగా పరిచయమవుతుందని మంత్రి తెలిపారు. కుటుంబాన్ని తీర్చిదిద్దేందుకు ఎన్నో త్యాగాలు చేసే అమ్మ వంటి త్యాగశీలి, సహనశీలి, ప్రేమమూర్తి ఈ విశ్వంలో మరొకరు ఉండరని మంత్రి సురేఖ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాతృమూర్తుల ఆరోగ్య పరిరక్షణకు, వికాసానికి తెచ్చిన చట్టాలు, చేపట్టిన కార్యక్రమాలు వారి జీవితాల్లో గొప్ప మార్పును తేవడంతో పాటు, తర్వాత కాలంలో ఈ దిశగా సమగ్ర చట్టాలు తెచ్చేందుకు ఆధారంగా నిలిచాయని మంత్రి సురేఖ తెలిపారు. ఈ దిశగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని అన్నారు. పిల్లలకు జన్మనిచ్చి, వారి ఎదుగుదలకు తమ జీవితాన్ని ధారపోసిన తల్లిదండ్రులను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని మంత్రి సురేఖ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పకడ్బందీ ఎన్నికల నిర్వహణ






- నక్సల్ ప్రభావింత ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్, మే 11 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత ప్రచార కార్యక్రమాలన్నింటిపై నిషేధం అమల్లోకి వచ్చింది. రోడ్ షోలు, సమావేశాలు, సోషల్ మీడియా ప్రచారాలు, పత్రికా ప్రకటనలు అన్నీ క్లోజ్ అయ్యాయి. బల్క్ ఎస్ఎంఎస్ లపై ఈసీ నిఘా పెట్టింది. అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. పోలింగ్‌కు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉండడంతో శని, ఆదివారాల్లో మరింత ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఫోకస్ పెట్టారు. భారీ ఎత్తున భద్రతాదళాలను మోహరింపజేశారు. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నిక నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో మొదలైన ఎన్నికల ప్రచారం దాదాపు 60 రోజుల తర్వాత ముగిసింది. ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో పోలింగ్ జరగనుంది. రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని ఒక గంట పాటు సాయంత్రం 6.00 గంటల వరకు పొడిగించింది. నాలుగో విడతలో భాగంగా జరుగుతున్న ఈ పోలింగ్ అనంతరం జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. పోలింగ్ సమయంలో ఓటర్లు పలు సూచనలు పాటించాల్సి ఉంటుంది. పోలింగ్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 144 అమల్లో ఉన్నందున.. ఐదుగురికి మించి రోడ్డుపైకి రాకూడదు. మైక్రోఫోన్లు, స్పీకర్ల ద్వారా పాడటం, ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం నిషేధం. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిరి వంటి నిర్మాణాలు అనుమతించ బడవు. వ్యక్తులు, సంఘాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, సంకేతాలను ప్రదర్శించడం నిషేధం. అంత కంటే ముఖ్యంగా కర్రలు, తుపాకులు, మారణాయుధాలతో కూడిన జెండాలను పోలింగ్ కేంద్రాల నుంచి కిలో మీటరు దూరం వరకు తీసుకెళ్లకూడదు. ఆత్మ రక్షణ కోసం కర్రలు, తుపాకులు, మారణాయుధాలు వాడడం నిషేధం. మద్యం, మద్యం దుకాణాలు, బార్లు, మద్యం విక్రయించే అన్ని దుకాణాలను మూసి వేయాలి. రాష్ట్రంలోని మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్ల కోసం 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీ ప్యాట్‌లు, 44,906 కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేశారు అధికారులు. 17 లోక్‌సభ నియోజక వర్గాల్లో 50 మంది మహిళలు సహా మొత్తం 525 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా హోమ్ ఓటింగ్ ముగిసింది. హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 23,247 దివ్యాంగులతో పాటు 85 సంవత్సరాల వయసు పైబడిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడంతో 21,651 మంది ఓట్లు వేశారు. ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కల్పించడంతో 2,29,072 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 1,75,994 మంది ఓటు వేశారు. ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈడీసీ) ద్వారా 34,973 మంది ఉద్యోగులు పోలింగ్ రోజున ఓటు వేయనున్నారు. 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.






Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105